


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

వైఎస్ఆర్ కడప

మంగళవారం 02 డిసెంబర్ 2025

పేజీలు - 08


## చంద్రన్న సంకల్పాన్ని ఇంటింటికీ చేరుస్తూ..

# లబ్ధిదారుల ఇళ్ల వద్దకే పెన్షన్

జండర్ సమానత్వ సందేశంతో ప్రజలకు అవగాహన - అవ్వ

తాతయ్య చంద్రన్న పెన్షన్ పంపాడు అంటూ

ప్రజల మనసులు గెలుచుకున్న - ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి



**వల్లూరు మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలలో భాగంగా లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్లు అందించడం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రధాన లక్ష్యమని కమలాపురం శాసన సభ్యుడు పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి అన్నారు, సోమవారం వల్లూరు మండలంలోని తోలగంగనపల్లి గ్రామంలో నిర్వహించిన పెన్షన్ పం పిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే, అధికారులతో కలిసి ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులకు పెన్షన్లు అందజేశారు, ప్రతి ఇంటిలోకి ప్రవేశించి పెద్దలను ఆ ప్యాయంగా పలకరిస్తూ ఓ అవ్వ, ఓ తాతయ్య చంద్రన్న మీకు పెన్షన్ పంపిం చాడు సంతోషంగా తీసుకోండి, మేము మీకు అండగా ఉంటాం అని ప్రేమతో మాట్లాడారు, ..మిగతా 2పేజీలో

# హైవేస్‌కు.. మోక్షం!



కడప ప్రతినిధి - మేజర్‌న్యూస్

జాతీయ రహదారుల విస్తరణపై కేంద్ర ప్రభుత్వం ఫోకస్ పెంచింది. ప్రస్తుతం ఉన్న రహదారులను విస్తరించడం.. పొడిగించడం.. కొత్త హైవేల నిర్మాణంపై పూర్తి స్థాయిలో చర్యలు చేపట్టింది. రాష్ట్ర ప్రభుత్వం కూడా కేంద్రంపై ఒత్తిడి పెంచడంతో ఇటీవల కాలంలో రాష్ట్రంలో నేషనల్ హైవేస్ నిర్మాణం జోరందుకుంది. ఇప్పటికే జిల్లాలో బెంగుళూరు -విజయవాడ, రాయచోటి-చాగలమర్రి జాతీయ రహదారుల నిర్మాణం వేగంగా సాగుతోంది. తాజాగా కడప- రేణిగుంట గ్రీన్‌ఫీల్డ్ హైవేకు వైల్డ్‌లైఫ్ అనుమతి లభించడంతో జంగిల్ క్లియరెన్స్ పనులు ప్రారంభమయ్యాయి. ఇక ముద్దనూరు -కడప హైవేపై దృష్టి సారించింది. జిల్లా మీదుగా వెళ్ళే జాతీయ రహదారి -40 విస్తరణ అంశం కేంద్ర పరిశీలనలో ఉంది. ఇలా జాతీయ రహదారుల నిర్మాణం జిల్లాలో ఊపందుకుంది.

- జాతీయ రహదారుల విస్తరణపై సీఎం బాబు ఫోకస్
- మొదలైన కడప- రేణిగుంట మొదటి ప్యాకేజ్ పనులు
- రూ.3,232 కోట్లతో 122 కిలోమీటర్ల ఫోర్‌లైన్ రహదారి విస్తరణ..
- రెండేళ్ళలో నిర్మాణం పూర్తి చేయాలని లక్ష్యం
- త్వరలో ముద్దనూరు -కడప రహదారి పనులు
- కేంద్ర పరిశీలనలో జాతీయ రహదారి-40 విస్తరణ అంశం

**కడప జిల్లాలో** జాతీయ రహదారుల నిర్మాణం ఊపందుకుంది. ఇప్పటికే రాయచోటి-చాగమర్రి రహదారి నిర్మాణం వేగంగా సాగుతోంది. కడప-రేణిగుంట గ్రీన్‌ఫీల్డ్ హైవే మొదటి ప్యాకేజీ పనులు కూడా ప్రారంభమయ్యాయి. నాలుగు రోజులుగా జంగిల్ క్లియరెన్స్ కొనసాగుతోంది. జిల్లా సరిహద్దు సిద్ధవటం మండలం భాకరాపేట వద్ద ఉన్న పెద్దపల్లి, రైల్వేకోడూరు మిగతా 2పేజీలో




## స్వామియే శరణం అయ్యప్ప

# అయ్యప్ప మండల పూజ మహోత్సవం

శరణ ఘోషతో మారుమ్రోగిన పురవీధులు

వేల సంఖ్యలో అన్నదానం

కేరళా, మంగళవాయిద్యాల నడుమ గ్రామోత్సవం

**పులివెందుల, మేజర్‌న్యూస్:** పులివెందుల పట్టణంలోని శ్రీమిట్ట మల్లేశ్వరస్వామి ఆలయంలో సోమవారం శ్రీఅయ్యప్ప స్వామి 40వ మం డల పూజ మహోత్సవం కన్నుల పండువగా జరిగింది. ప్రాంతఃకాలంలో యాగశాల ప్రవేశం ఆచరించి గణపతి పూజ, హోమాలను జరిపించి, అయ్యప్ప స్వామి ఉత్సవ విగ్రహానికి పంచామృత అభిషేకం నిర్వహిం చారు. మండల పూజ ఉత్సవంలో శివపార్వతులు, గణపతి, కుమార స్వామి, అయ్యప్ప స్వాములను ప్రత్యేక మండపంలో కొలువు తీర్చి ప్రత్యేక పూజలు జరిపించారు. పడిమెట్ల పాట పాడి భక్తి పారవశ్యంలో మునిగి తేలారు. స్వామియే శరణం అయ్యప్ప శరుణుఘోషతో ఆలయ ప్రాంగణం మారుమ్రోగింది. అనంతరం స్వామివారి లడ్డు కోసం తిరుమలనుండి వినయ్ రెడ్డి తీసుకొచ్చిన 180 లడ్లును స్వామి వారి లడ్డు ప్రసాదంగా



తయారు చేశారు అనంతరం స్వామివారి లడ్డును వేలంపాట నిర్వహించగా రూ.1.20 లక్షలకు వైఎస్సార్సీపీ విద్యార్థివిభాగం అధ్యక్షులు పోరెడ్డి జ శ్వంత్ రెడ్డి (నాని), తుపాకుల మహేంద్ర, కొండయ్య, ఇంద్రసేనారెడ్డిలు లడ్డును దక్కించుకున్నారు. అనంతరం వేలసంఖ్యలో భక్తులు అన్నదాన కా ర్యక్రమంలో పాల్గొని స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారు. మిగతా 2పేజీలో

## కడపలోనే ఒంటిమిట్ట, సిద్ధవటం ఉంచాలని

# సీఎంను కోరతా

టిడిపి రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి



**కడప రూరల్, మేజర్‌న్యూస్:** కడప జిల్లాలో ఉన్న ఒంటిమిట్ట, సిద్ధవటం మండలాలను అన్నమయ్య జిల్లాలో కలపడం పై సీఎం చంద్రబాబును కలిసి కడప జిల్లాలోనే ఆ మండలాలను ఉంచాలని కోరతానని టిడిపి రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యుడు, కడప జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి ..మిగతా 2పేజీలో

## వరుస వర్షాల వల్ల పసుపు దుంప కుళ్ళు తెగులు

5లో

చింతకొమ్మదిన్నె మేజర్‌న్యూస్ :

## ప్రమాదాల నివారించేందుకు ప్రత్యేక చర్యలు

8లో

బద్వేల్, మేజర్‌న్యూస్:

# లబ్ధిదారుల ఇళ్ల వద్దకే పెన్షన్

(మొదటి పేజీ తరువాయి)



ప్రతి కుటుంబం బాగుండాలి, అందరికీ సంక్షేమం చేరాలి, ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలి అన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంకల్పమని అని తెలిపారు, పెన్షన్ పంపిణీ అనంతరం గ్రామంలో ప్రజాదర్బార్ నిర్వహించిన ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి, గ్రామస్థులతో మాట్లాడి వివిధ సమస్యలను అడిగి తెలుసుకున్నారు, అక్కడికక్కడే పరిష్కరించగలిగిన సమస్యలను తక్షణమే పరిష్కరించగా, మిగతా అంశాలపై సంబంధిత ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీ చేశారు, గ్రామస్తులు పెన్షన్లు, భూసంబంధిత సమస్యలు, సీసీ రోడ్లు వంటి అంశాలను ముందుకు తెచ్చి కోరగా, వాటిపై స్పందించిన ఎమ్మెల్యే మీకు అన్ని విధాలా అండగా ఉంటా%శీ% మేలు చేసి తీరుతాం అని భరోసా ఇచ్చారు, అధికారులందరూ ప్రజలకు అందుబాటులో ఉండి ప్రతి సమస్యను ప్రాధాన్యతగా తీసుకోవాలని సూచించారు, అదే రోజున గ్రామ సమైఖ్య ఆధ్వర్యంలో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ మరియు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సంయుక్త ఆధ్వర్యంలో నవంబర్ 25 నుండి డిసెంబర్ 23 వరకు జరుగుతున్న జాతీయ అవగాహన ప్రచారంలో భాగంగా తోలగంగనపల్లి గ్రామంలో కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి ప్రతి ఒక్కరూ సమానమే ఆడపిల్లలను రక్షించుకుందా%శీ% సృష్టిని కాపాడుకుందాం అంటూ సందేశాన్ని ఇచ్చారు, జెండర్ సమానత్వంపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు, మేధావి, ముందస్తు ఆలోచనగల ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రంలోని అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాల ప్రయోజనాలు తప్పనిసరిగా చేరేలా ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు, అన్ని విధాలా ప్రజల అండగా చంద్రన్న నిలుస్తున్నారని పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు సొసైటీ చైర్మన్ లేబాక నాగేశ్వర్ రెడ్డి, తాసిల్దార్ శ్రీవాణి, డిప్యూటీ ఎంపీడీవో శ్రీధర్, పిఆర్ ఏఈ ప్రశాంత్, ఎంఈఓ ఎస్ కరిముల్లా, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ సుమలత, ఎలక్ట్రికల్ ఏఈ లావణ్య, వెలుగు ఏపిఎం యామిని పూర్ణిమ, ఏపీవో సుధారాణి, సీసీ విశ్వనాథ్, స్థానిక టిడిపి నాయకులు శివకేశవరెడ్డి, సుదర్శన్ రెడ్డి, గురు ప్రసాద్ రెడ్డి, ఎర్రమాచు రామసుబ్బారెడ్డి, ఫైర్ శివారెడ్డి, సుధా మదన్ మోహన్ రెడ్డి, బాబయ్య, మామిళ్ళ చెన్నారెడ్డి, కోప్పల చిట్టిబాబు, మద్దూరి సురేష్, ఓబుల్ రెడ్డి, జయ సుబ్బారెడ్డి, శ్రీధర్ రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, ఓబులేష్ యాదవ్, నరసింహ, రామ్మోహన్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి, సోషల్ వెల్ఫేర్ ప్రవీణ, సచివాలయ సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు..



# కడపలోనే ఒంటిమిట్ట, సిద్ధవటం ఉంచాలని సీఎంను కోరతా

(మొదటి పేజీ తరువాయి)

పేర్కొన్నారు. ఒంటిమిట్ట, సిద్ధవటం టిడిపి నాయకుల తో కలిసి శ్రీనివాసరెడ్డి సోమవారం కలెక్టరేట్లో కలెక్టర్ ను కలిసి కడపలోనే ఆ మండలాలను ఉంచాలని వినతి ద్వారా తెలిపారు. అనంతరం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం జిల్లాలను రాజకీయ ప్రయోజనాల కోసం విడగొట్టిందని, ఈ ప్రభుత్వం ప్రజల మనోభావాలు గుర్తించి, శాస్త్రీయ పద్ధతిలో మదనపల్లెను ఇలాగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అయితే సిద్ధవటం, ఒంటిమిట్ట మండలాలు అన్నమయ్య జిల్లాలో కలపటం వల్ల ప్రజలు వారి వారి సమస్యలపై రాయచోటికి వెళ్లాలంటే వ్యయ ప్రయాసాలు తప్పవని, కడప అయితే ఏడు కిలోమీటర్లు ఉన్నందున సౌకర్యంగా ఉంటుందని చెప్పారు. ప్రభుత్వం అభ్యంతరాలు స్వీకరించే సమయం ఇచ్చిందని, తాను స్వయంగా లేఖ ద్వారా ప్రజల ఇబ్బందులు తెలియజేసి, కడప లోనే ఉంచాలని కోరతానని చెప్పారు.

# హైవేస్‌కు మోక్షం!

(మొదటి పేజీ తరువాయి)

మండలంలోని శెట్టిగుంట వద్ద టోల్‌ప్లాజా ఏర్పాటు చేయనున్నారు. సోలాపూర్ - చెన్నై జాతీయరహదారి విస్తరణలో భాగంగా కడప నుంచి రేణిగుంట వరకు రూ.3,232 కోట్లతో 122 కిలోమీటర్ల ఫోర్‌లైన్ రహదారి విస్తరణ పనులను కేంద్రం మంజూరు చేసి చాలా కాలమే అయింది. అయితే వైల్డ్‌లైఫ్ విభాగం అనుమతుల్లో జాప్యం జరిగింది. ఫలితంగా టెండర్లు పూర్తయినా పనులు ప్రారంభం కాలేదు. కానీ ఇటీవల ఎన్‌హెచ్‌ఏ (నేషనల్ హైవే అథారిటీ) ఒత్తిడి మేరకు వైల్డ్‌లైఫ్ అనుమతులు కూడా దక్కాయి. దీంతో పనులు ప్రారంభమయ్యాయి. భాకరాపేట నుంచి రైల్వేకోడూరు అవతల శెట్టిగుంట వరకు 82 కిలో మీటర్ల మేర కొత్తగా గ్రీన్‌ఫీల్డ్ రహదారిని నిర్మించనున్నారు. శెట్టిగుంట నుంచే రేణిగుంట సమీపంలో ఉన్న హైవేను అనుసంధానిస్తూ ఫోర్‌లైన్‌గా మార్చనున్నారు. రేణిగుంట పట్టణానికి సమీపంలో 3.5 కిలోమీటర్ల మేర బైపాస్ రహదారి నిర్మించనున్నారు. ఈ హైవే ప్రాజెక్టును రెండు ప్యాకేజీలుగా పూర్తి చేయనున్నారు. కడప నుంచి ఓబుళవారిపల్లె మండలంలోని చిన్నఓరంపాడు వరకు 64 కిలోమీటర్లు తొలి ప్యాకేజీగా, చిన్నఓరంపాడు నుంచి రేణిగుంట వరకు 58 కిలో మీటర్ల దూరాన్ని రెండో ప్యాకేజి కిందికి తీసుకొచ్చారు. ఇక ముద్దనూరు- కడప రహదారి విస్తరణ పనులు త్వరలో ప్రారంభం కానున్నాయి. వీటికి కూడా ఇటీవలే కేంద్రం ఆమోదం తెలిపింది. కాగా రాష్ట్ర ప్రభుత్వం కొన్ని కొత్త ప్రతిపాదనలు కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్ళినట్లు తెలుస్తోంది. అందులో ప్రధానంగా.. కర్నూలు-కడప-రాయచోటి-చిత్తూరు-రాణిపేట్ రహదారి (జాతీయ రహదారి సంఖ్య 40) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అతి ముఖ్యమైన జాతీయ రహదారులలో ఒకటి. ఈ రహదారి కర్నూలు, నంద్యాల, మైదుకూరు, కడప, రాయచోటి, పీలేరు, చిత్తూరు వంటి ముఖ్యమైన పట్టణాలు, జిల్లా కేంద్రాల మీదుగా వెళ్లుతుంది. అంతేకాకుండా, ఈ రహదారి కర్నూలులో ఎన్‌హెచ్-44, మైదుకూరులో ఎన్‌హెచ్-67, కడపలో ఎన్‌హెచ్-716, పీలేరులో ఎన్‌హెచ్-71, పూతలపట్టులో ఎన్‌హెచ్-140 మరియు చిత్తూరులో ఎన్‌హెచ్-69 వంటి ప్రధాన జాతీయ రహదారులను కలుపుతుంది.

ఈ రహదారిపై వాహనాల సంఖ్య (13,236 పీసీయులకు మించిఉన్నది) ఎంతో అధికంగా ఉంది. కర్నూలు నుండి కడప వరకు (0/0 కిమీ నుండి 189/100 కిమీ వరకు) ఈ రహదారిని జాతీయ రహదారి ప్రాధికార సంస్థ ద్వారా 4 లైన్లుగా అభివృద్ధి చేయబడింది. ఇటీవల కాలంలో గువ్వలచెరువు ఘాట్ ప్రాంత అభివృద్ధి కోసం 211/500 కిమీ నుండి 217/200 కిమీ వరకు 4 లైన్ల సొరంగ మార్గాన్ని కేంద్ర రోడ్లు, రవాణా, రహదారి మంత్రిత్వ శాఖ మంజూరు చేసినట్లు తెలిసింది. అదేవిధంగా 2025-26 వార్షిక ప్రణాళికలో కడప నుండి చిత్తూరు వరకు ఉన్న 2 లైన్ రహదారిని 4 లైన్లుగా అభివృద్ధి చేయుటకు కూడా ఆమోదం లభించినది. గువ్వలచెరువు సొరంగ మార్గ ప్రాజెక్టును, కడప-చిత్తూరు మధ్య 2 లైన్లను 4 లైన్లుగా విస్తరించే పనులను అత్యంత ప్రాధాన్యతతో ప్రజల ప్రయోజనాన్ని దృష్టిలో ఉంచుకుని మంజూరు చేయాలని రాష్ట్రం ప్రభుత్వం కేంద్రాన్ని కోరింది.

అదేవిధంగా అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి నుండి వేంపల్లి వరకు (జాతీయ రహదారి సంఖ్య 440) రహదారి పనులు వేగంగా కొనసాగుతున్నాయని ఈ రహదారి రాయచోటిలో ప్రారంభమై, రాయచోటి, లక్కిరెడ్డిపల్లి, చక్రాయపేట, గండి, వేంపల్లి వంటి ముఖ్యమైన పట్టణాలు, మండల కేంద్రాల ద్వారా వెళుతుంది. అలాగే, ఈ రహదారి ఎన్‌హెచ్-40 (రాయచోటిలో) మరియు ఎన్‌హెచ్-544జి (ప్రొద్దుటూరు వద్ద) వంటి రెండు ప్రధాన జాతీయ రహదారులను అనుసంధానిస్తుంది. ఈ రహదారిపై వాహనాల సంఖ్య (8422 పీసీయుల కన్నా ఎక్కువ) ఎంతో అధికంగా ఉంది. రోజు రోజుకు పెరుగుతున్నది. దీనిని దృష్టి లో ఉంచుకొని ఈ రహదారి రాయచోటి రింగ్ రోడ్‌లోని పీలేరు సర్కిల్ వద్ద ప్రారంభమై పట్టణంలో ట్రాఫిక్ జామ్ నివారించేందుకు బైపాస్ మార్గంగా వెళుతుంది. అయితే మాసాపేట సర్కిల్ నుండి గోల్లపల్లి సర్కిల్ వరకు (కిమీ 0/0 నుండి 1/500) మిగిలిన రహదారి భాగం రాయచోటి పట్టణ పరిధిలో ఉండటంతో ఈ పని పై ప్రస్తుత పనుల పరిధిలోకి తీసుకురాలేదు. అందువల్ల రాయచోటి పట్టణ పరిమితిలో మాసాపేట సర్కిల్ నుండి గోల్లపల్లి సర్కిల్ వరకు మిగిలిన భాగాన్ని అభివృద్ధి చేయడానికి రూ. 5కోట్ల ప్రతిపాదనకు అనుమతి ఇవ్వవలసిందిగా రాష్ట్ర మంత్రి మండిపల్లి రామప్రసాద్‌రెడ్డి ప్రత్యేక వినతిపత్రం సమర్పించిన విషయం తెలిసిందే. ఇక ఎంతో కీలకమైన కడప - రాయచోటి జాతీయ రహదారి (ఎన్‌హెచ్-40) మార్గాన్ని 2 లైన్ నుండి 4 లైన్ విస్తరణ పనులకు ఆమోదం తెలిపాలని రాష్ట్ర ప్రభుత్వం కోరుతోంది. ఇలా జిల్లాలో నేషనల్ హైవే నిర్మాణ పనుల్లో కదలిక వచ్చింది.

# ఘనంగా అయ్యప్ప మండల పూజ మహోత్సవం

(మొదటి పేజీ తరువాయి)

**వర్షంలోనూ వైభవంగా గ్రామోత్సవం :**

మండల పూజ అనంతరం సోమవారం సాయంత్రం జోరుగా వర్షం కురుస్తున్నా అయ్యప్పస్వామి గ్రామోత్సవాన్ని భక్తులు భక్తిపారవశ్యంతో వైభవంగా నిర్వహించారు. ఈ ఉత్సవం వెంబడి ఎమ్మెల్సీ రాంగోపాల్రెడ్డి పాల్గొని తన భక్తిని చాటుకున్నారు. భూతల స్వర్గం తలపించే విధంగా శ్రీఅయ్యప్పస్వామిని చక్కగా తీర్చిదిద్దారు. స్వామివారి వెంట 10ఏళ్లలోపు బాలికలు జ్యోతులను పట్టారు. భజనలు, కోలాటం,మంగళ వాయిద్యాలు, కేరళా వాయిద్యాలు, డీజే శబ్దాల నడుమ స్వాముల ఆనందోత్సవాలు పట్టణ ప్రజలకు నేత్రానందం కలిగించాయి. పట్టణంలోని గుంతబజార్, అమ్మవారిశాలవీధి, మెయిన్బజార్, వైఎస్సార్ సర్కిల్, పూలంగళ్ల సర్కిల్, ముత్యాలవారివీధిల మీదుగా అయ్యప్ప ఊరేగింపుగా వచ్చారు. స్వామివారికి కాయ, కర్పూరాలను సమర్పించి తమ మొక్కులు తీర్చుకున్నారు. భక్తులకు తీర్ధ ప్రసాదాలు పంచిపెట్టారు. గ్రామోత్సవంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసు సిబ్బంది పర్యవేక్షించారు.



# పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో భూపేష్



ముద్దనూరు, మేజర్‌న్యూస్: ముద్దనూరు మండలంలోని పెనికల పాడు గ్రామంలో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి భూపేష్ సుబ్బరామిరెడ్డి పాల్గొని పింఛన్లను పంపిణీ చేయడం జరిగిందని ముద్దనూరు ఎంపీడీవో రాధాకృష్ణ వేణి తెలిపారు. ఈ సందర్భంగా పెన్షన్ దారులకు పెన్షన్లను పంపిణీ చేయడం జరిగిందన్నారు.

# ప్రముఖ వైద్యుడు రంగసింహకు మాజీ ఎమ్మెల్యే నివాళి



**మైదుకూరు, మేజర్‌న్యూస్ :** ప్రముఖ వైద్యులు మైదుకూరు మొట్ట మొదటి మున్సిపల్ చైర్మన్ డాక్టర్ రంగసింహ మృతి పట్ల మైదుకూరు మాజీ ఎమ్మెల్యే శెట్టిపల్లి రఘురామిరెడ్డి నివాళులర్పించి దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. అయన మృత దేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన వైద్యుడిగా ప్రజలకు అందించిన సేవల అందించి మైదుకూరులో వైద్య వృత్తిలో ప్రజల మన్ననలు పొందాడని తెలిపారు.మున్సిపల్ చైర్మన్ గా ప్రజలకు చేసిన సేవలను కొనియాడారు. ఆయన మృతి మైదుకూరుకు తీరనిలోటన్నారు. అనంతరం వారి కుటుంబాన్ని దేవుడు మనోధైర్యాన్ని కల్పించాలని సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నేట్లపల్లి శివరామ్, మూలే భరత్ కుమార్ రెడ్డి, చేపల షరీఫ్, జ్వాల నరసింహ శర్మ తదితరులు పాల్గొన్నారు.

## తొట్టిగారి పల్లెలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం



**బద్వేల్,మేజర్‌న్యూస్ :** బద్వేల్ మండలం తో ట్టిగారి పల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని తోట్టిగారిపల్లె నందు డాక్టర్ జి రాజేష్ కుమార్ మెడికల్ ఆఫీసర్ ఆధ్వర్యంలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సమావేశం, ర్యాలీ జరగడం అయినది. ఈ కార్యక్రమంలో డాక్టర్ జి రాజేష్ కుమార్ వైద్యాధికారు వారు మాట్లాడుతూ నా ఆరోగ్యము నా హక్కు పూర్తిగా ప్రజలకు అవగాహన కల్పించవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉన్నది హెచ్ఐవి ఎయిడ్స్ సోకిన వారిని, గోప్యంగా ఉంచబడునని ఐరిస్క్ ఏరియాను గుర్తించి ఇన్ఫెక్టెడ్ అయినటువంటి సిరంజీలు, బ్లడ్ మొదలగు వాటిని గురించి ప్రజలకు అవగాహన కల్పించవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉన్నది, సచివాలయంలో ఏరియా నందు ఐరిస్క్ గ్రూపులో గుర్తించి కౌన్సిలింగ్ ద్వారా వారికి పూర్తిగా హెచ్ఐవి ఎయిడ్స్ పైన అవగాహన కల్పించవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉన్నది, అనంతరము ర్యాలీలు పురవీధులలో జరిపి హెచ్ఐవి ఎయిడ్స్కు నివారణ ఒకటే మార్గం కావున ప్రజలు అందరూ ఆరోగ్య విద్య ద్వారా బోధించి నివారణ చేయవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉన్నది ఈ కార్యక్రమంలో డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ బి వెంగయ్య డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్ శంభు ప్రసాద్ కమిటీ హెల్త్ఆఫీసర్ కె చంద్రావతి సమాజం ఆరోగ్య అధికారులు ఆశా కార్యకర్తలు ప్రైమరీ హెల్త్ కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

## ఎయిడ్స్ పై అవగాహన పోస్టర్స్ విడుదల



**కడప టౌన్, మేజర్ న్యూస్:** యువత క్షణిక సుఖం కోసం తమ జీవితాలను అంతం చేసుకోవద్దని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నాగరాజు అన్నారు. డిసెంబర్ ఒకటవ తేదీన ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా రాయల్ రషీద్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తయారు చేసిన ఎయిడ్స్ పోస్టర్స్‌లను డి.ఎం. హెచ్.ఓ కార్యాలయం నందు డిఎం హెచ్ఓ డాక్టర్ కె.నాగరాజు, కొండా పాలకొండయ్య చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కొండా సుబ్బయ్యలు విడుదల చేశారు.అనంతరం డాక్టర్ నాగరాజు మాట్లాడుతూ ఎయిడ్స్ పై ప్రజల్లో అవగాహన పెంపొందించేలా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండి హెచ్ఐవి,ఎయిడ్స్ దూరంగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్ఆర్ సంస్థ అధ్యక్షులు అబ్దుల్ రాయల్ కరీముల్లా తదితరులు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

### పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో కడప ఎమ్మెల్యే మాధవి, శ్రీనివాసరెడ్డి



**కడప రూరల్, మేజర్‌న్యూస్:** పేదల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ప్రభుత్వ లిప్, కడప ఎమ్మెల్యే రెడ్డప్ప గారి మాధవి, టిడిపి రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యుడు, కడప జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. నగరంలోని 35, 14, 48, 5 వ డివిజన్లలో సోమవారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో వృద్ధులు, వికలాంగులు, ఒంటరి మహిళలు, వితంతువులకు పెన్షన్ అందించి, వారి నుండి సమస్యలను అడిగి తెలుసుకుని, సమస్యలను పరిష్కరించాలని సంబంధిత అధికారులకు వారు సూచించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతినెల 1వ తేదీ పెన్షన్ తక్షణమే పారదర్శకంగా అందజేయడం కూటమి ప్రభుత్వం చేపట్టిన ముఖ్య లక్షమన్నారు. ప్రతి డివిజన్లో పెన్షన్ పంపిణీ సజావుగా కొనసాగుతున్నట్లు వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ ఇన్చార్జిలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# కన్నుల పండుగల అయ్యప్ప స్వామి గ్రామోత్సవం

### అయ్యప్ప శరణాలతో మారు మోగిన శివాలయం





**పులివెందుల, మేజర్‌న్యూస్:** పులివెందుల పట్టణంలోని మిట్ట మల్లేశ్వర స్వామి ఆలయంలో అయ్యప్ప స్వామి మండల పూజ కార్యక్రమాన్ని కన్నుల పండుగలా నిర్వహించారు. వేలాదిమంది అయ్యప్ప స్వామి భక్తుల ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి గ్రామోత్సవాన్ని మేళాలు డప్పు వాయిద్యాల మధ్య స్వామియే శరణమయ్యప్ప అంటూ అయ్యప్ప శరణాలతో శివాలయం మారు మోగింది. మిట్ట మల్లేశ్వర స్వామి ఆలయంలో అయ్యప్ప స్వామి ఉత్సవ విగ్రహంతో పాటు వినాయకుడి సుబ్రమణ్య స్వామి విగ్రహాలను కూడా పూలతో వైభవంగా అలంకరించారు. అలాగే మిట్టమల్లేశ్వర స్వామి ఆలయంలో పరమేశ్వరుని ఆలయాన్ని కూడా పుష్పాలతో కన్నులు విందుగా అలంకరించారు. అలాగే అయ్యప్ప స్వామి గ్రామోత్సవం సందర్భంగా అయ్యప్ప స్వామి మండపాన్ని ఆర్చి అలాగే అయ్యప్ప స్వామి గ్రామోత్సవం సందర్భంగా అయ్యప్ప స్వామి మండపాన్ని అరటి అంబులాలతో తయారు చేశారు. ఆలయంలో కన్య స్వాముల కలిశాలు తోనూ అయ్యప్ప శరణ లా తోను స్వామియే శరణమయ్యప్ప అంటూ అయ్యప్ప స్వామి గ్రామోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు.అయ్యప్ప భక్తులందరూ వేలాది సంఖ్యలో పాల్గొని అయ్యప్ప స్వామి బ్రహ్మోత్సవంలోలాతోను స్వామియే శరణమయ్యప్ప అంటూ అయ్యప్ప స్వామి గ్రామోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు అయ్యప్ప భక్తులందరూ వేలాది సంఖ్యలో పాల్గొని అయ్యప్ప స్వామి గ్రామోత్సవంలో రంగులు చల్లుకుంటూ డప్పు వాయిదాల మధ్య నృత్యాలు చేస్తూ రంగులు చల్లుకుంటూ అయ్యప్ప భక్తులు గ్రామోత్సవంలో పాల్గొన్నారు. అయ్యప్ప భక్తులకు బిక్ష ఏర్పాటు అయ్యప్ప స్వామి గ్రామోత్సవం సందర్భంగా అయ్యప్ప స్వామి ఆలయంలో అయ్యప్ప భక్తులతో పాటు ప్రజలకు బిక్ష ఏర్పాటు చేశారు. స్వామి గ్రామోత్సవం సందర్భంగా భిక్ష ధాత కొమ్మ ఈశ్వర్ రెడ్డి దంపతులు అయ్యప్ప భక్తులకు భిక్ష ఏర్పాటు చేయడంతో ఆలయ అర్చకులు ఆలయ నిర్వహకులు వారిని శాలువాతో స్వామి గ్రామోత్సవం సందర్భంగా భిక్ష ధాత కొమ్మ ఈశ్వర్ రెడ్డి దంపతులు అయ్యప్ప భక్తులకు భిక్ష ఏర్పాటు చేయడంతో అర్చకులు ఆలయ నిర్వహకులు వారిని శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. గ్రామోత్సవంలో అయ్యప్ప



భక్తులు.అయ్యప్ప స్వామి మండల పూజ సందర్భంగా పులివెందుల పట్టణంలోని మిట్టమల్లేశ్వర స్వామి ఆలయంలో అయ్యప్ప స్వామి బ్రహ్మోత్సవాన్ని నిర్వహించారు అయ్యప్ప స్వామి మహోత్సవంలో పులివెందుల నియోజకవర్గంలోని అయ్యప్ప భక్తులు వేలాది సంఖ్యలో పాల్గొని అబ్బ స్వామి తీర్థప్రసాదాలు అందుకున్నారు. అనంతరం పట్టణంలోని మిట్టమల్లేశ్వర స్వామి ఆలయం నుంచి బంగారంగల్లో మీదుగా పాత బస్టాండు కడప బస్టాండ్ వరకు అయ్యప్ప స్వామి బ్రహ్మోత్సవాన్ని డప్పు వైద్యాల మధ్య రంగులు చల్లకుంటూ అయ్యప్ప భక్తులు అంగరంగ వైభవంగా బ్రహ్మోత్సవాన్ని అనంతరం పట్టణంలోని మిట్టమల్లేశ్వర స్వామి ఆలయం నుంచి బంగారంగల్లో మీదుగా పాత బస్టాండు కడప బస్టాండ్ వరకు అయ్యప్ప స్వామి బ్రహ్మోత్సవాన్ని డప్పు వైద్యాల మధ్య రంగులు చల్లకుంటూ అయ్యప్ప భక్తులు అంగరంగ వైభవంగా గ్రామోత్సవాన్ని నిర్వహించారునిర్వహించారు. గురు స్వాములు ఒనిడా సుబ్బారెడ్డి ఎమ్మెల్సీ రామ్ గోపాల్ రెడ్డి టైలర్ శివారెడ్డి వెంకటరామిరెడ్డి శ్రీనివాసులురెడ్డి కొమ్మ ఈశ్వర్ రెడ్డిలతో పాటు గురు స్వాములు అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.

## అపరాధ రుసుము లేకుండా ఇంటి పన్నులు డిసెంబర్ చివరి లోపల చెల్లించండి

### మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి



**బద్వేల్,మేజర్‌న్యూస్ :** బద్వేలు పురపాలక సంఘం నకు 2025-2026 సం. రెండవ అర్ధసంవత్సరమునకు చెల్లించ వలసిన ఇంటిపన్నులు 31-12-2025 లోపల అపరాధ రుసుము లేకుండా చెల్లించ వలసినదిగా యజమా నులకు మునిసిపల్ కమిషనర్ నర్సింహారెడ్డి కోరడమైనది. అట్లు చెల్లించని యెడల 01-01-2026 నుండి అపరాధ రసుముతో చెల్లించ వలసి వుండును. కావున వెంటనే మున్సిఫల్ ఆఫీస్ కౌంటరునందు గాని సచివాలయ మునందు గాని ఇంటిపన్నులు, కుళాయి పన్నులు చెల్లించి తగు రసీదులు పొంద వలసినదిగా ఆయన కోరడమైనది.

## సామాజిక పెన్షన్లు పంపిణీ



**గోపవరం, మేజర్‌న్యూస్:** ఈ రోజు బద్వేల్ నియోజకవర్గం, బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని మడకలవారిపల్లె గ్రామంలో సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమం టి.వి.లో భాగంగా బద్వేల్ నియోజకవర్గం ఇంచార్జ్ రితేష్ రెడ్డి ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులకు పెన్షన్ అందివ్వడం జరిగింది.ఈ సందర్భంగా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని కచ్చితంగా అమలు చేస్తుంది అని, ఇది పేదల సంక్షేమం పట్ల ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి నిబద్ధతకు ఇది నిదర్శనం అని తెలియజేశాను. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నరసింహ రెడ్డి, ఏపిఐఐసి స్టేట్ డైరెక్టర్ ప్రసాద్ రెడ్డి, బద్వేల్ మున్సిపాలిటీ అధ్యక్షుడు వెంగల్ రెడ్డి, ఎల్ఎస్పి డామ్ చైర్మన్ వెంకట రమణ రెడ్డి, శంకర్ రెడ్డి గారు గంగిరెడ్డి గారు రామిరెడ్డి, జై సుబ్బారెడ్డి పాటూరి సుబ్బారెడ్డి, ప్రభాకర్, లక్ష్మీనారాయణ, వంకల శ్రీనివాసులు, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎయిడ్స్‌పై అవగాహన ర్యాలీ




**కలసపాడ, మేజర్‌న్యూస్:** ఎయిడ్స్ లక్షణాలు హెచ్ఐవి వైరస్ సోకిన వ్యక్తికి తరచుగా జ్వరం, గొంతు మంట, దద్దుర్లు, కండరాల నొప్పి, శోషరస గ్రంధుల వాపు, నోటిపుండ్లు వంటి లక్షణాలు ఉంటాయని టీ బీ వ్యాధి కూడా వస్తుందని అనుమానం ఉన్న వాళ్లు అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో హెచ్ఐవి పరీక్షలు చేస్తారని చేయించుకోవాలని అన్నారు. ఈవిషయం చాలా గోప్యంగా ఉంచుతారని హెచ్ఐవి చికిత్స ఆర్ట్ మందులు వాడితే, సాధారణ జీవితం గడపవచ్చని వైద్యులు డాక్టర్ శైలజ డాక్టర్ సాయి తేజ తెలిపారు. ఈ కార్యక్రమం లో సామాజిక ఆరోగ్య అధికారి డాక్టర్ వెంకట సుబ్బమ్మ, హెల్త్ అసిస్టెంట్ రామతీర్థం, ఆరోగ్యకార్యకర్తలు, ఆశాలు పాల్గొన్నారు.

## పేదల జీవితాలకు కూటమి ప్రభుత్వం భరోసా

### సింగిల్ విండో సొసైటీ మాజీ డైరెక్టర్ కత్తి ప్రతాప్ రెడ్డి



**ఎర్రగుంట్ల, మేజర్‌న్యూస్:** ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ప్రతి నెల ఒకటో తేదీనే జిల్లా వద్దనే పెన్షన్ల పంపిణీ ప్రభుత్వానికి ప్రజల పట్ల ఉన్న నిబద్ధతకు నిదర్శనం అని సింగిల్ విండో సొసైటీ మాజీ డైరెక్టర్ కూటమి నాయకులు కత్తి వీర ప్రతాపరెడ్డి అన్నారు. సోమవారం పట్టణ పరిధిలోని నడివూరిలో మున్సిపల్ కమిషనర్ శేష ఫణి తో కలిసి ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ భూపేష్ రెడ్డి ఆదేశాల మేరకు లబ్ధిదారులకు పెన్షన్ లను అందజేసినట్లు తెలిపారు. వృద్ధులు ఆ కుటుంబానికి భారం కాకూడదనే సీఎం చంద్రబాబు ప్రతి అవ్వ, తాత, ఒంటరి మహిళలకు ఇంటి పెద్దకొడుకుగా, ఒక అన్నగా అండగా నిలుస్తున్నారని కొనియాడారు. ఎన్నికలలో ఇచ్చిన హామీల మేరకు సూపర్ సిక్స్ పథకాలలో భాగంగా ఎన్టీఆర్ పెన్షన్ భరోసా పెంచి ఇవ్వడం పెన్షన్ దారుల కుటుంబాలకు వెలుగు నింపింది అన్నారు.

## పేదల సంక్షేమమే కూటమి ప్రధాన లక్ష్యం

### టిడిపి యువనేత దక్కారమేష్



**వేంపల్లె మేజర్‌న్యూస్:** పేదల సంక్షేమమే కూటమి ప్రధాన లక్ష్యమని తెలుగుదేశం పార్టీ యువనేత దక్కారమేష్ అన్నారు. మంగళవారం సామాజిక పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు నగదు అందజేశారు. అనంతరం మాట్లాడుతూ ఎన్నికల ముందు చెప్పిన హామీలతో పాటు ఇతరత్రా హామీలు నెరవేర్చిన ఘనత కూటమిదే అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకున్నా సూపర్ సిక్స్ పథకాలను కూటమి ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. అలాగే సిఎం చంద్రబాబు సారధ్యంలో రాష్ట్రం ప్రగతి వైపు నడుస్తోందన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు పడకుండా అన్ని విధాలుగా ప్రభుత్వం అండగా ఉందన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ నాయకుడు బిటెక్ రవి నైతృత్వంలో మెజారిటీ స్థానాలు కైవసం చేసుకుంటామని, ప్రజల ఆశీస్సులు తమ పార్టీపై ఉన్నాయన్నారు. ప్రతి టిడిపి కుటుంబ సభ్యుడు గెలుపే లక్ష్యంగా చేసుకుని గడిచిన ఈ పాలన కాలంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కృషి చేయాలని కోరారు.

## పేదలకు భరోసా ఇచ్చేది కూటమి ప్రభుత్వమే

### టిడిపి యువ నాయకులు కొంకుల రవి



**బద్వేల్ మేజర్‌న్యూస్ :** పేదలకు నేనున్నానంటూ భరోసా ఇచ్చే ప్రభుత్వం అంటే ఒక్క కూటమి ప్రభుత్వమే అని టిడిపి యువ నాయకులు కొంకుల రవి తెలిపారు. పేదల సేవలో మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గ ఆదేశాల మేరకు మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, బద్వేల్ టీడీపీ ఇంచార్జ్ రితేష్ రెడ్డి అదేశాల మేరకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమంన్ని సోమవారం ఉదయం 6.00 గంటలకు బద్వేల్ మున్సిపాలిటీ 5 వ వార్డు లో పెన్షన్ల పంపిణీ కార్యక్రమం లో భాగంగా ప్రజల ఇంటికి వద్దకే వెళ్లిపెన్షన్ పంపిణి చేయడం జరిగింది అని ఆయన తెలిపారు. అదేవిధంగా వార్డులో నీకేమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తెలియజేసిన వెంటనే అధిష్టానం దృష్టికి తీసుకువెళ్లి మీ సమస్యలు తక్షణమే పరిష్కరించే దిశగా సేవ చేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నరు . పెన్షన్ పంపిణీ కార్యక్రమం లో సచివాలయం సిబ్బంది మరియు టీడీపీ యువనాయకులు సూరే ప్రశాంత్, టీడీపీ నాయకులు గనుమంతు మురళి,సింగసాని రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ ఎయిడ్స్ నివారణ దినోత్సవ ర్యాలీ




**పెండ్లిమర్రి మేజర్‌న్యూస్ :** నంది మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు డిప్యూటీ పారా మెడికల్ ఆఫీసర్ ఎమ్. సురేష్ కుమార్ గారి ఆధ్వర్యంలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవ ర్యాలీ నిర్వహించారు.... ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రక్షణ లేని లైంగిక సంబంధాల వలన ఎయిడ్స్ వ్యాది ఎక్కువ అవుతుందని కండోమ్ ధరించటం వలన ఎయిడ్స్ ను నివారించవచ్చుని, ఎయిడ్స్ వ్యాధికి టీకా లేదని -నివారణకు ఒక్కటే మార్గమని తెలిపారు, ఎయిడ్స్ వ్యాది అంటు వ్యాది కాదని అంటించు కొనే వ్యాధి అని, దానిని నివారించండి – ఆరోగ్య కరమైన జీవితాన్ని గడపండి ఒకే భార్య, ఒకే భర్త వంటి నినాదాలతో ప్రజలకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమం ఎమ్ పి హెచ్ ఇ ఓ రామ ప్రతాప్, ఎంపీ హెచ్ ఎస్ రవీంద్రనాథ్ పార్మసి ఆఫీసర్ లక్ష్మి నీరజ స్టాఫ్ నర్స్ సౌజన్య, హెల్త్ అసిస్టెంట్, వెంకట సుబ్బయ్యా, ఏ ఎన్ ఎమ్. నీలావతి ,ఎల్ టీ రేష్మా,ఎల్ డి కంప్యూటర్ వెంకటేశ్వరి దేవి, సి హెచ్ ఓ లు ఫరూక్, తౌఫిక్, మహేశ్వరీ, శిరీష ఆశాలు సారిక, సుబ్బలక్ష్మి, మానస, మేరమ్మ, స్రవంతి, పి. సుబ్బలక్ష్మి అటెండర్ చంద్రాయుడు పాల్గొన్నారు.

## మన డబ్బులు.....మన లెక్కలు

### సి.ఆర్పిలకు శిక్షణ కార్యక్రమం




**పెండ్లిమర్రి మేజర్‌న్యూస్ :** పెండ్లిమర్రి మండలంలో వెలుగు కార్యాలయం లో మన డబ్బులు మన లెక్కలు కింద మొదటి విడత 10 వి. ఓ లలో సి.ఆర్. పి..లను గర్తించి సీఐ.ఆర్. పి.లకు శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగింది...erp ద్వారా త్వరలో మన డబ్బులు మన లెక్కలు యాప్ విడుదల చేయడం జరుగుతుంది. ఈ యాప్ ద్వారా స్వయం సహాయక సంఘ సభ్యులు యాప్ ద్వారా తమ వ్యక్తిగత సమాచారం వారి లెక్కలు చూసుకొన వచ్చును. సభ్యులకు ఈ యాప్ ద్వారా ఎలా లెక్కలు చూసుకోవచ్చు అనే విషయం పై crp లకు శిక్షణ ఇవ్వడం జరిగింది. వీరు ఒక crp 10 సంఘాలకు అవగాహన కలిగిస్తారు.అనంతరం పెండ్లిమర్రి గ్రామంలో మన డబ్బులు మన లెక్కల పై ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏ.పీ.ఎం బాలస్వామి, లీగల్ కంప్లైన్స్ కోఆర్డినేటర్ గంగరాజు మండల సమాఖ్య కోశాధికారి లక్ష్మి కేశవ వెలుగు సీసీ లు లక్ష్మీదేవి, గంగిరెడ్డి, నాగభూషణం మరియు రామ నాగయ్య మండల సమాఖ్య అకౌంటెంట్ తులసి, voa లు పాల్గొనడం జరిగింది..

## కలసపాడు అమ్మవారిశాలలో ఘనంగా గీతాజయంతి వేడుకలు



**కలసపాడు: మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన కలసపాడు లోని అమ్మవారి శాల ప్రాంగణం శ్రీకృష్ణ మందిరంలో సోమవారం గీతా జయంతి వేడుకలు అత్యంత వైభవంగా నిర్వనించారు. శ్రీమద్ భగవద్గీత సత్సంగ కమిటీ సభ్యులు తెలియజేశారు. ఈ సందర్భంగా ఉదయం నుండి గణపతి పూజ, శ్రీకృష్ణ అష్టోత్తర పూజ, శ్రీకృష్ణ భగవానునికి అభిషేకము, ప్రత్యేక పూజలు జరిగాయి. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కామిశెట్టి సుదర్శన్, గౌరవాధ్యక్షుడు మలిపెద్ది రాజా,సెక్రటరీ జాలాది నారాయణ,యువజన సంఘం అధ్యక్షుడు జాలాది రవీంద్రకుమార్,మరియు శ్రీ మద్ భగవద్గీత భక్తాదులు ఎక్కువసంఖ్యలోపాల్గొన్నారు.పూజా కార్యక్రమాల అనంతరము మహా మంగళహారతి, తీర్థ ప్రసాద వినియోగము,అనంతరం హాజరైన భక్తాదులందరికి దాతల సహకారంతో భోజన వసతి ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కామిశెట్టి సుదర్శన్, గౌరవాధ్యక్షుడు మలిపెద్ది నాగరాజ, సెక్రటరీ జాలాది నారాయణ,యువజన సంఘం అధ్యక్షుడు జాలాది రవీంద్ర కుమార్, మండల సంఘం అధ్యక్షుడు గొంట్లా రామాంజనేయులు,మహిళా మండలి అధ్యక్షురాలు తుమ్మలపెంట సత్యవతమ్మ,సెక్రటరీ సుంకు శకుంతల, కార్యవర్గ సభ్యులు పత్తి సాయిసుజాత, జాలాది శకుంతల, తుమ్మలపెంట సావిత్రి, జాలాది భాగ్యలక్ష్మి, భవనాసి రమాదేవి, తుమ్మలపెంట చైతన్య, మలిపెద్ది కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణం కోసం వ్యాపారవేత్త రమేష్ నాయుడు 25 వేలు విరాళం



**పులివెందుల మేజర్‌న్యూస్:** పులివెందుల పట్టణం లోని జగనన్న కాలనీ కి వెళ్లే 100 అడుగుల రోడ్ మార్గాన స్నేహిత అమృత హస్తం సేవాసమితి నిర్మిస్తున్న నూతన భవన నిర్మాణం కొరకు కె. వెలమ వారి పల్లి గ్రామానికి చెందిన ప్రముఖ వ్యాపార వేత్త గవర్న. రమేష్ నాయుడు 25 వేల రూపాయలు విరాళం మొత్తానికి ఆయన కార్యాలయం నందు స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు అందజేశారు. ఈ సందర్భంగా రమేష్ నాయుడు మాట్లాడుతూ కోవిడ్ -19 విపత్తు లలో స్నేహిత అమృత హస్తం సేవాసమితి బృందం చేసిన సేవలు వెల కట్టలేనివి అని అలాగే అంధత్వ నివారణ కోసం కార్నియా సేకరణ (నేత్రదానం) అమోఘం అని, విద్య, వైద్య, పర్యావరణ సంరక్షణ రంగాలలోనూ విశిష్ట సేవలు అందిస్తున్న స్నేహిత అమృత హస్తం సేవలను విస్తృతికి భవన నిర్మాణం అవసరం ఎంతైనా ఉందని అందుకు నావంతు బాధ్యత గా ఈ విరాళం అందజేస్తున్నాను అని భవిష్యత్ లో ఈ సంస్థకి మరింత సహాయ సహకారాలు అందజేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా భవన నిర్మాణం లో భాగస్వాములు అయిన రమేష్ నాయుడు కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో సేవాసమితి బృందం రాజు, మాల్యాద్రి, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

## రూ.1,10, వేలు పలికిన అయ్యప్ప లడ్డు

**పులివెందుల మేజర్‌న్యూస్ : అయ్యప్ప** స్వామి మండల పూజా సందర్భంగా పులివెందుల పట్టణంలోని మిట్టమల్లేశ్వర స్వామి ఆలయంలో అయ్యప్ప స్వామి ఆలయంలో అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వామి లడ్డును సోమవారం వేలంపాట నిర్వహించారు. వేలంపాటలో వైఎస్ఆర్సిపి యూత్ నాయకులు యశ్వంత్ రెడ్డి వేలంపాటలో దక్కించుకున్నాడు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఆలయ నిర్వాహకులు యశ్వంత్ రెడ్డికి ఘనంగా సన్మానించి అయ్యప్ప లడ్డును ఆయనకు అందజేశారు. కార్యక్రమంలో గురు స్వాములు అయ్యప్ప భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## యువతకు ఎయిడ్స్ పై అవగాహన అత్యవసరం

**కడప రిమ్స్ మేజర్‌న్యూస్ :** కడప: ప్రపంచ హెచ్ఐవి/ఎయిడ్స్ నివారణ దినోత్సవం డిసెంబర్ 1 సందర్భంగా కడప నగర శివారులోని రిమ్స్ హాస్పిటల్‌లో ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చర్మవ్యాధుల విభాగాధిపతి డాక్టర్ పెంచలయ్య మాట్లాడుతూ, ఎయిడ్స్ పై ప్రజల్లో అవగాహన పెంపొందించడం అత్యవసరమని అన్నారు. అసురక్షిత శృంగారం, కలుషితమైన నీడిల్స్ మరియు




సిరింజిల వినియోగం, హెచ్ఐవి సోకిన రక్తం ఎక్కించడం, అలాగే ప్రసవ సమయంలో తల్లి నుండి బిడ్డకు ఈ వ్యాధి సంక్రమించే అవకాశం ఉన్నట్లు తెలిపారు. అనుమానం ఉన్న వారు తగిన పరీక్షలు చేయించుకొని ఏఆర్టి ఏ ఆర్ టి చికిత్సను వెంటనే ప్రారంభించాలన్నారు. ఎయిడ్స్ ఇప్పుడు మరణశాసనం కాదని, దీర్ఘకాలిక వ్యాధిగా పరిగణించి సరైన ఏఆర్టి మందులు వాడటం ద్వారా ఆరోగ్యంగా సాధారణ జీవితాన్ని గడపవచ్చుని డాక్టర్ పెంచలయ్య పేర్కొన్నారు. రోగుల పట్ల వివక్షను పూర్తిగా పోగొట్టాలని, ముఖ్యంగా యువతలో అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉందని సూచించారు. ఈ సందర్భంగా ఏఆర్టి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అనూష మాట్లాడుతూ, ఖరీదైన ఏఆర్టి మందులను ప్రభుత్వం ఉచితంగా అందిస్తోందని, గత సంవత్సరాలతో పోలిస్తే హెచ్ఐవి కేసులు గణనీయంగా తగ్గాయని తెలిపారు. మందుల వాడకంతో రోగులు దీర్ఘాయుష్షుతో సాధారణ మనిషిలా జీవించగలుగుతున్నారని వివరించారు. ఈకార్యక్రమంలో చర్మవ్యాధుల విభాగానికి చెందిన డాక్టర్ నరోత్తం రెడ్డి, విజయ్ కుమారి, సురేష్, పీజీ వైద్యులు, నర్సులు, ఏఆర్టి సిబ్బంది, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఎయిడ్స్ వ్యాధి లేని సమాజాన్ని నిర్మిద్దాం

## ప్రభుత్వ ఆసుపత్రి ఎస్పీడీ డా.సాగర కుమారి



**వేంపల్లె మేజర్‌న్యూస్:** ఎయిడ్స్ వ్యాధి లేని సమాజాన్ని నిర్మిద్దామని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.సాగర కుమారి పిలుపునిచ్చారు. సోమవారం ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా ఆసుపత్రి నుంచి నాలుగు రోడ్ల కూడలి వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ హెచ్ఐవి వైరస్ సోకిన వారిలో సగం మంది పైగా యువతే ఉన్నారన్నారు. భారత దేశంలో దాదాపు 50 లక్షలకు పైగా హెచ్ఐవి బారిన పడ్డారన్నారు. ఇది అంటూ వ్యాధి కాదని, అంటించుకొనే వ్యాధి అని అన్నారు. ఎయిడ్స్ వ్యాధి పట్ల ప్రజలకు అవగాహన కల్పించడం, వ్యాధి సోకకుండా జాగ్రత్తలు, వీటికి వ్యతిరేకంగా పోరాడడం ఈ దినోత్సవ ప్రధాన లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డా.నిహారిక, డా.వైద్యనాథ్, సిహెచ్ఓ వెంకటరత్నం, డిహెచ్ఇఓ షఫిఉన్నిషా, సూపర్వైజర్లు ఫకృద్దీన్, అరుణాదేవి, అంకయ్య, ఐసిటిసి కౌన్సిలర్ ఆంజనేయులు, శ్రీచైతన్య ఉన్నత పాఠశాల విద్యార్థులు, పుష్పరాజ్, రెడ్డప్ప తదితరులు పాల్గొన్నారు.

# ఎయిడ్స్ నిర్మూలనపై అవగాహన ర్యాలీ




**తొండూరు మేజర్‌న్యూస్ డిసెంబర్ 01 :** ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం డాక్టర్ ఆరిఫుల్లా ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ప్రతి ఒక్కరు ఎయిడ్స్,హెచ్ఐవీపై అవగాహన కలిగి ఉండాలని,అన్ని ఆరోగ్య కేంద్రాల్లో పరీక్షలు చేస్తారన్నారు్న మనం రోగిని ఆదరించాలని రోగాన్ని తరిమికొట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ విజయమ్మ,డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేటైన్ ఆఫీసర్ మల్లయ్య సూపర్‌వైజర్ శశికళ,ఆశా వర్కర్లు సిబ్బంది పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో టిడిపి నాయకులు



**కలసపాడు, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటుచేసిన సామాజిక ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమాలను ఎప్పటికప్పుడు నిర్వహిస్తూ పేద బడుగు బలహీన వర్గాల వారికి అండగా టిడిపి నియోకవర్గ నేత మాజీ ఎమ్మెల్యేవిజయమ్మ, నియోజక వర్గ ఇన్చార్జి యువనేత కొణిరెడ్డి రితీష్ కుమార్ రెడ్డిల ఆదేశాల మేరకు కలసపాడు లో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో గత ప్రభుత్వం కంటే నేటి అధికార టిడిపి ప్రభుత్వం ముందంజలో ఉందని తెలుగుదేశం పార్టీ కలసపాడు మండల యువ నాయకుడు బుసికే. శ్రావణ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఉదయం సామాజిక పెన్షన్ల పంపిణీ కార్య క్రమంలో సచివాలయ సిబ్బంది రాజేష్ పాల్గొని లబ్ధిదా రులు అందరికీ అందుబాటులో ఉండి వారికి పంపిణీ చేయాల్సిన పెన్షన్ పరిశీ లించారు. లబ్దిదారులకు ఈ సందర్భంగా గ్రామ ప్రజలు వృద్ధులు, వికలాంగులు, పెన్షన్ దారులు ప్రభుత్వానికి, కృతజ్ఞతలు తెలిపారు. అక్కివారిపల్లె కలసపాడు గ్రా మాలలో అన్నివర్గాల వారికి అండగా టిడిపి నేతలు అందుబాటులో ఉండి అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలను పొందేందుకు కృషి చేస్తామని తేలిపారు, ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సలీం సుబ్బారావు. కర్నాటి వెంకటేశ్వర్ రెడ్డి వీఆర్వో విజయ్ కుమార్ రెడ్డి. డిజిటల్ అసిస్టెంట్ రాజేష్ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# వరుస వర్షాల వల్ల పసుపు దుంప కుళ్ళు తెగులు తీవ్రం

**చింతకొమ్మదిన్నె మేజర్‌న్యూస్ :** వరుసగా కురుస్తున్న వర్షాల కారణంగా పసుపు పంటల్లో దుంప కుళ్ళు తెగులు విస్తరించే ప్రమాదం పెరిగింది. ఈ తెగులు ప్రధానంగా నేల ద్వారా సంక్రమిస్తుందని కృషి విజ్ఞాన కేంద్రం, ఊటుకూరు శాస్త్రవేత్తలు వెల్లడించారు. విత్తన శుద్ధి లేకుండా కొమ్ములు నాటటం, మురుగు నీటి పారుదల సరిగా లేకపోవడం, బరువైన నేలల్లో సాగు చేసే సమయంలో బోదేసాళ్ల పద్ధతులు పాటించకపోవడం, ఎరువుల సమతుల్య యాజమాన్యం లేకపోవడం, ఎడతెరిపి లేకుండా వర్షాలు కొనసాగి మొక్కల చుట్టూ నీరు నిల్వ ఉండటం వంటివే తెగులు విస్తరణకు దారితీస్తాయని తెలిపారు. పోటాష్, వేపపిండి ఎరువులు సరైన విధంగా ఉపయోగించకపోవడం కూడా కారణమని నిపుణులు సూచించారు. జూలై నుంచి ప్రారంభమైన లక్షణాలు అక్టోబర్-నవంబర్ నెలల్లో తీవ్రమవుతాయని తెలిపారు.

**నివారణ చర్యలు**

శాస్త్రవేత్తల సూచనల ప్రకారం, తెగులు సోకని విత్తనాన్ని మాత్రమే ఉపయోగించాలి.

**విత్తన చికిత్స:** లీటరు నీటికి 3.0 గ్రా మెటలాక్సిల్ లేదా మాంకోజెబ్ ం 2.0 మి.లీ మోనోక్రోటోఫాస్ కలిపిన ద్రావణంలో కొమ్ములను 30%-%40 నిమిషాలు నానబెట్టాలి. తరువాత నీరు మార్చి లీటరు నీటికి 5.0 గ్రా ట్రైకోడెర్మా విరిడీ కలిపిన ద్రావణంలో 30 నిమిషాలు ఉంచి, నీడలో ఆరబెట్టి నాటాలి.

**జీవ నియంత్రణ:** ఒక కిలో ట్రైకోడెర్మాను 90 కిలోల పశువుల ఎరువు ం 10 కిలోల వేపపిండిలో కలిపి వారం రోజులు గుణకర వృద్ధి చేసి, చివరి దుక్కిలో లేదా నాటిన నెలరోజులకు నీటి తడి ఇచ్చిన వెంటనే పొలంలో చల్లాలి. లేదా ఎకరానికి 1 లీటరు ట్రైకోడెర్మాను డ్రిప్ ద్వారా వదిలేయవచ్చు.

**తెగులు ఆశించిన మొక్కల వద్ద:** మెటలాక్సిల్ 2 గ్రా/లీ, లేదా మెటలాక్సిల్ంమాంకోజెబ్ 2 గ్రా/లీ, లేదా కాపర్ ఆక్సీక్లోరైడ్ 3 గ్రా/లీ ద్రావణంతో మొలకల మొదళ్ల వద్ద తడపాలి.

**పంట మార్పిడి:** అదే పొలంలో వరుసగా పసుపు సాగు చేయకుండా వరి, వేరుశనగ, మొక్కజొన్న, జొన్న వంటి పంటలతో పంట మార్పిడి చేయాలని సూచించారు.



**మొక్కల సంరక్షణ:** దుంపలు విత్తిన తరువాత జీలుగ, జనుము, వెంపలి, వేప, కానుగ ఆకులు లేదా ఎండిన వరిగడ్డి/చెరుకు ఆకులు పొలంపై మొలకలు వచ్చేంతవరకు కప్పడం ద్వారా తెగులు ప్రభావాన్ని తగ్గించవచ్చని తెలిపారు.

డా. ఎస్. మానస, ఉద్యాన శాస్త్రవేత్త

**డా. అంకయ్య కుమార్, సమన్వయకర్త - కృషివిజ్ఞానకేంద్రం, ఊటుకూరు**

# కౌలు రైతు సోమల రామ్మోహన్ రెడ్డి కుటుంబాన్ని ఆదుకోవాలని వినతి

కొండాపురం మేజర్‌న్యూస్ : కొండాపురం గ్రామంలో గత వారం క్రిందట కౌలు రైతు సోమల రామ్మోహన్ రెడ్డి అప్పుల బాధ తాళ లేక ఆత్మహత్య చేసుకోవడం జరిగింది. ఈయనకు వృద్ధాప్యం లో ఉన్న తల్లి తండ్రి,భార్య ఇద్దరు కుమార్తెలు ఉన్నారు వీళ్ళందరూ ఈయన మీదే ఆధారపడి బ్రతుకుతున్నారు ఈయన ఆత్మహత్య చేసుకోవడం వలన ఆ కుటుంబం దిక్కుతోచని పరిస్థితిలో ఉన్నది. ఈయన ఆత్మహత్య చేసుకోవడానికి కారణాలు గండికోట ప్రాజెక్టులో ఈయనకున్న భూమి ముంపుకు గురి కావడంతో ఏడెకరాలు కౌలుకు తీసుకొని పంట వేస్తే అందులో పంట దిగుబడి సరిగా రాక పెట్టిన పెట్టుబడి రాక నష్టాలలో కూరుకుపోయి అప్పులు చేసి పంట దిగుబడి బాగా వస్తే అప్పులు తీర్చవచ్చు అని అనుకున్న సమయంలో పంట సరిగా రాకపోవడంతో అలాగే అప్పుల వాళ్ళ ఒత్తిడి ఎక్కువ కావడంతో ఆత్మహత్యే శరణ్యం అని ఆత్మహత్య చేసుకోవడం చాలా బాధాకరమైన విషయం. ఆత్మహత్య చేసుకున్న కౌలు రైతు కుటుంబాన్ని ఆదుకోవాలని స్థానిక తాసిల్దార్ గారికి మరియు అగ్రికల్చర్ అధికారి గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి ఎం.మనోహర్ బాబు కౌలు రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వై వి సుదర్శన్ రెడ్డి రైతు సంఘం మండల అధ్యక్షుడు ఎం జయంతు. కనకరాజు తదితరులు పాల్గొన్నారు.



# యస్.పీ.జి.చర్చ్ తిరుణాల ఏర్పాట్లను పరిశీలించిన సిఐ హేమ సుందర్, ఎస్.ఐ. తిమోతి

కలసపాడు మేజర్‌న్యూస్ : కలసపాడు లోని సగిలేరు ఒడ్డున ఉన్న పరిశుద్ధ.పేతురు పరిశుద్ధ.పౌలు చర్చి 138వ వార్షికోత్సవం (తిరునాళ్ళు) డిసెంబర్ 2, 3వ తేదీలలో జరగనున్నందున సంబంధిత తిరుణాలకు పెద్ద సంఖ్యలో భక్తులు భారీ సంఖ్యలో రానున్న నేపద్యంలో సోమవారం సర్కిల్ ఇన్స్పెక్టర్ హేమ సుందర్ ఎస్.ఐ. తిమోతి,తన సిబ్బంది తో వచ్చి తిరుణాలకు సంబంధించి పోలీస్ బందోబస్తు, వాహనాల పార్కింగ్, తాగునీటి సౌకర్యం,బారికేడ్లు, తెలుగు గంగ కాలువ దగ్గర బారికేడ్లు, జాయింట్ వీల్, అంగళ్లు, ఈవ్ టీజింగ్ మరియు ఇతర సమస్యలపై , కమిటీ బృందంను మరియు సంఘ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా,ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు యూత్ సభ్యులు పాల్గొన్నారు.



# జయంతి వేడుకలను జరుపుకుంటున్న ఏకైక గ్రంధం భగవద్గీతే

**ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్:** పుట్టిన రోజు వేడుకలను జరుపుకుంటున్న ఏకైక పుస్తకం భగవద్గీతే అని శ్రీమాన్ ప్రణవానంద ప్రభువు అన్నారు. సోమవారం స్థానిక ఇస్కాన్ మందిరంలో ఆయన గీతా జయంతి సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ కొన్ని కోట్ల సంవత్సరాల క్రితం సూర్యదేవుడైన వివస్వానునికి శ్రీకృష్ణ భగవానుడు ఉపదేశించిన భగవద్గీతను, అదే రూపంలో, ఒక్క అక్షరం కూడా మారకుండా, అర్జునుడికి పునరుగా ఉపదేశించారని, ఇంత ప్రాచీనమైన, మహత్తరమైన, ఆధ్యాత్మిక రత్నంగా నిలిచిన గ్రంథం భగవద్గీత మాత్రమే అని వివరించారు. భారతీయులలో చాలామంది రామాయణం, మహాభారతం, గీత, భాగవతం అంతా చదివేశాం, తమకు తెలుసని అనుకుంటుంటారని, కానీ నిజంగా గీత యొక్క లోతైన జ్ఞానం గురించి చాలా మందికి తెలియదని, అది చదివితేనే తెలుస్తుందని పేర్కొన్నారు. అయితే పాశ్చాత్య దేశాలకు చెందిన ప్రజలు మాత్రం భగవద్గీత అంటే ఏమిటి, దానిలో ఏమున్నదని ఎంతో శ్రద్ధగా అధ్యయనం చేసి, ఆచరిస్తూ, ఫలితాలనూ పొందుతూ, సనాతన ధర్మాన్ని ఆచరిస్తున్నారని ప్రభువు వివరించారు.భగవద్గీతలో మనకు తెలియని అనేక అమూల్యమైన, వెలకట్టలేని జ్ఞానం ఉందని విదేశీయులు అర్థం చేసుకుంటున్నారని, అయితే గీత పుట్టిన భారతీయులైన మనమంతా గీతను చదవాలని, అధ్యయనం చేయాలని, ఆచరించాలని సందేశం ఇచ్చారు. ఈ సందర్భంగా నిర్వహించిన వాల్యూ ఎడ్యుకేషన్ కాన్సెప్ట్ లో విజేతలైన విద్యార్థులకు మొదటి, ద్వితీయ, తృతీయ మరియు 15 ప్రోత్సాహక బహుమతులను శ్రీమాన్ ప్రణవానంద ప్రభువు చేతులమీదుగా ప్రదానం చేశారు. అలాగే ప్రవచనానికి హాజరైన 2,000 మందికి పైగా భక్తులకు ఏకాదశి ప్రసాదం పంపిణీ చేశారు.



## రేపు పి. ఆర్. పేటలో కృత్తిక దీపోత్సవం



దువ్వూరు, మేజర్‌న్యూస్ : స్వస్తిశ్రీ చాంద్రమాన విశ్వావసు నామ సంవత్సర, మార్గశిర మాస (సూర్యమాన వృశ్చిక మాసము) శుద్ధ త్రయోదశి ఉపరి చతుర్దశి తిథి, కృత్తిక నక్షత్రం బుధవారం డిసెంబర్ 3 వ తేదీ సాయంత్రం 4 గంటల నుండి “కృత్తిక దీపోత్సవం”, హనుమత్ వ్రతం పర్వదినం శుభసందర్భంగా ఆంజనేయ స్వామి వారికి అభిషేకము, రుద్రాభిషేకములు, విశ్వేశ్వర స్వామి వారికి ,అన్నపూర్ణేశ్వరి అమ్మవారికి ,నందీశ్వరునికి ,అభిషేకములు రుద్రాభిషేకములు దీపోత్సవములు నిర్వహించ దైవాజ్ఞ అయినది అని ఆలయ అర్చకులు టి. నాగేంద్రకుమార్ శర్మ తెలిపారు.పుల్లారెడ్డిపేట త్రిపీటికాలయంలో ఆలయ వ్యవస్థాపకులు ఇరగంరెడ్డి తిరుపాల్ రెడ్డి ఆధ్వర్యంలో పై కార్యక్రమములు నిర్వహించడం జరుగుతుంది అర్చకులు తెలిపారు.కావున భక్తులు అందరు పాల్గొని స్వామి వారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించవలసిందిగా తెలిపారు.

## గ్రామోత్సవంలో అయ్యప్పలకు ప్రసాదం ఏర్పాటు



పులివెందుల మేజర్‌న్యూస్ : పులివెందుల పట్టణంలోని అయ్యప్ప స్వామి మండల పూజలో భాగంగా అయ్యప్ప స్వామి ఉత్సవ విగ్రహాన్ని గ్రామోత్సవం నిర్వహించారు. మిట్ట మల్లేశ్వర స్వామి ఆలయం నుంచి బంగారంగల్లు పూలంగలు మీదుగా పాత బస్టాండు కడప బస్టాండు నుంచి గ్రామోత్సవం కన్నుల పండుగ నిర్వహించారు. గ్రామోత్సవంలో అయ్యప్ప భక్తులకు ప్రజలకు ప్రసాదాన్ని చంద్రగిరి గ్రామానికి చెందిన అరుణ్ కుమార్ యాదవ్ ప్రసాదాలు ఏర్పాటు చేసి భక్తులకు పంపిణీ చేశారు. గ్రామోత్సవంలో అయ్యప్ప భక్తులతో అయ్యప్ప శరణాలతో గ్రామోత్సవం స్వామియే శరణమయ్యప్ప అంటూ మారుమోగిపోయింది

## ఎయిడ్స్ అంతం మనందరి పంతం



పులివెందుల మేజర్‌న్యూస్ : ప్రపంచ ఎయిడ్స్ దినం సందర్భంగా పులివెందుల పట్టణం లోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల నుండి పూల అంగళ్ళ కూడలి వరకు విద్యార్థులు, ఏ ఎన్ ఎం లు, ఆశా కార్యకర్తల చే నిర్వహించిన ర్యాలీ ని జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ ఖాజా మొయిద్దీన్,ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి రెసిడెన్షియల్ ఆఫీసర్ డాక్టర్ నవీన్,మెడికల్ ఆఫీసర్ శాంతకుమార్ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హెచ్ ఐ వి అంతం మనందరి పంతం గా ప్రతి ఒక్కరు నడుం బిగించాలని, ప్రతి ఒక్కరు హెచ్ ఐ వి పరీక్ష చేయించుకోండి, సమాచారం తెలుసుకోండి, సురక్షితం గా ఉండండి అనే నినాదాలతో ఈ ర్యాలీ మహిళా డిగ్రీ కళాశాల నుండి శ్రీరామ థియేటర్, పాత బస్టాండ్ మీదుగా పూల అంగళ్ళ వరకు చేరుకుని అక్కడ మానవహారం గా ఏర్పడి ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమం లో డి పి ఎం సుబ్బారెడ్డి, సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య, సతీష్ కుమార్,హెల్త్ ఎడ్యుకేటర్ ప్రసన్న, కౌన్సిలర్ లు వెంకటసుబ్బయ్య, బాదల్ వల్లి, సుమలత, సూపర్ వైజర్ భాగ్యలక్ష్మి,నాగల నాయక్, సీనియర్ అసిస్టెంట్ నరేష్, సి డి ఎస్ మేనేజర్ వల్లి,టెక్నీషియన్ నాగేష్,స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు, సభ్యులు రాఘవేంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అవగాహనతోనే ఎయిడ్స్ నివారణ




ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్ : ఎయిడ్స్ నియంత్రణపై ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా అవగాహన పెంచుకోవాలని, ఎయిడ్స్ వ్యాధి నిర్మూలనలో చికిత్స కన్నా నివారణే మార్గమని వైద్య ఆరోగ్యశాఖ అధికారులు డాక్టర్లు సాయి చరిత రెడ్డి, గణేష్ రెడ్డిలు అన్నారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం మండల పరిధిలోని చిలమకూరు గ్రామం లో ఎయిడ్స్ పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎయిడ్స్ అంటువ్యాధి కాదని, జాగ్రత్తలు పాటించాలని అన్నారు.ఎయిడ్స్ వ్యాధి బారి పడకుండా ప్రజలు జాగ్రత్తగా ఉండాలని ఎయిడ్స్ వ్యాధి సోకిందని కంగిపోకూడదని, వారికి అన్ని రకాల మందులు అందుబాటులోకి వచ్చాయన్నారు. ఎయిడ్స్ బాధితులకు ధైర్యం నింపాలని సూచించారు. సురక్షిత శృంగారం ఎయిడ్స్ గురించి అవగాహన కలిగి ఉండాలన్నారు. గర్భవతులు పుట్టే బిడ్డకు తప్పక పరీక్షలు చేయించుకోవాలన్నారు. హై రిస్క్ గల టీబి పేషెంట్లు, డ్రైవర్లు, ట్రాన్స్ జెండర్లు హెచ్ఐవి పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ అధికారి నాగముని రెడ్డి, ఆరోగ్య సిబ్బంది ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో టిడిపి నాయకులు



పోరుమామిళ్ల మేజర్‌న్యూస్: పోరుమామిళ్ల మండలంలోని రంగసముద్రం గ్రామపంచాయతీ పరిధిలోని నర్సింగ్ పల్లె, నర్సింగ్ పల్లె హరిజనవాడ, కమ్మవారిపల్లె తదితర ప్రాంతాల్లో సోమవారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో రంగసముద్రం ఎంపిటిసి కల్వకూరి రమణ, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ చెరుకూరి చేన్న రాయుడు, సొసైటీ బ్యాంక్ చైర్మన్ కల్లూరి కృష్ణారెడ్డి, కల్వకూరి పాపయ్య, చెరుకూరి కేశవ లు పాల్గొని పంపిణీ చేశారు. అదేవిధంగా కొత్తగా మంజూరైన వారికి కూడా పెన్షన్ లు వారు పంపిణీ చేయడం జరిగింది.

## రబి పంటలకు బీమా చేసుకోండి



దువ్వూరు, మేజర్‌న్యూస్ : రబి పంట కాలంలో సాగు చేసిన పంటలకు ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం కింద పంటల బీమా చేసుకునే దానికి ప్రభుత్వం అవకాశం కల్పించిందని మండల వ్యవసాయ అధికారి అమర్నాథ్ రెడ్డి పేర్కొన్నారు. కావున రైతులు రబీలో సాగు చేసిన పంటలైన మినుము, జొన్న, సెనగ ప్రొద్దుతిరుగుడు, నువ్వులు వేరుశనగ,పెసర మరియు ఎండా కారు వరి పంటలకు పంటల బీమా చేసుకునే అవకాశం ఉన్నది సంబంధిత రైతు సేవా కేంద్రం దగ్గరికి వెళ్లి గ్రామ వ్యవసాయ సహాయకులు మరియు ఉద్యాన సహాయకులు దగ్గర పంట ధ్రువీకరణ పత్రం పొంది పొలం యొక్క వన్ బి ఆధార్ బ్యాంకు పాస్బుక్ తీసుకొని దగ్గర్లోని మీసేవ కేంద్రంలో నమోదు చేసుకోవాలని రైతులకు తెలియజేస్తున్నాము అని అన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ సలహా మండలి మాజీ చైర్మన్ చాగం రెడ్డి వీరనారాయణరెడ్డి, ఏ ఈ ఓ రామ్ చరణ్ , విఏఏ గురు లక్ష్మి,జిల్లెల్ల విఏఏ పుష్పలత, ఇన్సూరెన్స్ కోఆర్డినేటర్ శ్రీనివాసులు, రైతులు పాల్గొన్నారు

## పెన్షన్లు పంపిణీలో పాల్గొన్న పెంచికలపాటి వెంకటసుబ్బయ్య



దువ్వూరు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన దువ్వూరు లో పెన్షన్లు పంపిణీ చేసిన టీడీపీ నాయకులు పెంచికలపాటి వెంకట సుబ్బయ్య సోమవారం ఉదయం ఏడు గంటల నుంచి 10గంటల వరకు ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు ఆదేశాల ప్రకారం రాష్ట్రవ్యాప్తంగా నాయకులు, కార్యకర్తలు ఉదయాన్నే ఇంటింటికి వెళ్లి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీలో భాగస్వాములు కావాలని ఇచ్చిన పిలుపుమేరకు ఎమ్మెల్యేసుధాకర్ యాదవ్ ఆదేశానుసారం దువ్వూరు లో టీడీపీ నాయకులు పెంచికలపాటి వెంకటసుబ్బయ్య నాయుదు పెన్షన్లు అందజేశారు. గ్రామ సచివాలయం సిబ్బంది గురు లక్ష్మి తో కలిసి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ చేశారు

# రాయలసీమ సమగ్రాభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలి..!

**కడప అభివృద్ధిని విస్మరిస్తే చరిత్ర హీనులుగా మారుతారు.. సిపిఐ ఎంఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బందెల ఓబయ్య ,ఎస్ చంద్రశేఖర్ హెచ్చరిక**

బద్వేల్ మేజర్‌న్యూస్ : రాయలసీమ జిల్లాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని కడప జిల్లా అభివృద్ధిని విస్మరిస్తే చరిత్ర హీనులుగా మారుతారు అని, సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బందెల ఓబయ్య పిలుపునిచ్చారు.సోమవారం స్థానిక భగత్ సింగ్ నగర్ లోని ఆ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గస్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పాటయి 17 నెలలైనా కడపకు ముచ్చటగా మూడోసారి వచ్చిపోయారని ఆయన రాక వల్ల కడపకు గాని రాయలసీమ జిల్లాలకు గాని ఒరిగిందేమిటని ప్రశ్నించారు. వచ్చిన ప్రతిసారి ఏదో ఒక హామీ ఇవ్వడం ఆ తర్వాత దాని గాలికి వదిలేయడం దీనికోసం కోట్లాది రూపాయలు ఖర్చు పెట్టడం ఎందుకని ప్రశ్నించారు. కడపలో 9 నెలల క్రిందట మహానాడు జరిపి పూర్తి అవుతుందని ఈ మహానాడులో లక్షలాదిమంది ప్రజల సమక్షంలో ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు పది రోజులలో కడప ఉక్కు ఫ్యాక్టరీని ప్రారంభిస్తామని ఆరోజు చెప్పిన మాట ఏమైందని ప్రశ్నించారు. ఉక్కు పరిశ్రమ శిలా పథకాల పరిశ్రమగా మారిపోయిందని తప్ప దానివల్ల కడప ప్రజలకు రాయలసీమ ప్రజలకు ఎటువంటి లాభము చేకూర్చడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సంపాదన సృష్టిస్తామని వాగ్దానం చేసి అధికార పీఠం చేదకిచ్చుకున్న తర్వాత బడుగు ,బలహీన వర్గాలు ఎస్సీలు, ఎస్టీలు వాళ్ల సంక్షేమ పథకాలను ఆపేసి సంపదను సృష్టిస్తారని ప్రశ్నించారు. విభజన చట్టంలోని హామీల ప్రకారం 2014లో ఆరోజు జరిగిన ఒప్పందం ప్రకారం రాయలసీమకు ప్రత్యేక ప్యాకేజీ కడప జిల్లా ఒక సమగ్రాభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు కేటాయిస్తామని చెప్పి పారిశ్రామిక వాడగా అభివృద్ధి చేస్తామని చెప్పి ఆ రకంగా ఆర్థిక వనరులను పెంచుతామని చెప్పి ఈరోజుటికి కూడా వాటిని అమలు చేయకపోగా మరో రకంగా ఉన్నటువంటి ప్రభుత్వ రంగ సంస్థలను కూడా ప్రైవేట్ పరం చేయడానికి ఎలా మనసు వచ్చిందని ఆయన ప్రశ్నించారు. సంపదను సృష్టించడం అంటే ఇదేనా అని అన్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం రాయలసీమకు ప్రత్యేక నిధులు కేటాయించి ఆ తర్వాత రాయలసీమ సమగ్రాభివృద్ధికి తోడ్పాటున అందించాలని కోరారు. పేద బడుగు బలహీన వర్గాల వైద్యం కోసం ఆసుపత్రికి వెళితే అక్కడ ఆరోగ్యశ్రీ కనుమరుగైపోయిందని ఇలాంటివి చాలా చంద్రబాబు హయాంలోనే జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పేదవారికి అందాల్సిన అన్ని సదుపాయాలను గాలికి వదిలేసి ఏ ముఖం పెట్టుకొని మళ్లీ మీరు కడపకు వస్తున్నారని ఇందుకు మీరు సమాధానం చెప్పాలని చంద్రబాబు నాయుడు గారిని సూటిగా ప్రశ్నించారు.ఈ కార్యక్రమంలో జిల్లా స్టాండింగ్ కమిటీ మెంబర్ ఎస్ ,చంద్రశేఖర్ జిల్లా కమిటీ సభ్యులు కే .ఒకరయ్య, ,ఏరియా కమిటీ సభ్యులు కే. బాబు, విజయరావ్, నారాయణ, చంద్రపాల్, మహబూబ్ బాషా, శివరాం , తదితరులు పాల్గొన్నారు



# 27 వ డివిజన్‌లో ఫించన్ల పంపిణీ



**కడప టౌన్, మేజర్‌న్యూస్:** నగరంలోని 27 వ డివిజన్ గౌస్ నగర్ లో సోమవారం ఉదయం 6 గంటలకే ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణి కార్యక్రమం ప్రారంభమైంది. తెదేపా జిల్లా అధ్యక్షులు రెడ్డప్పగారి శ్రీనివాస్ రెడ్డి,కడప ఎమ్మెల్యే ఆర్.మాధవి రెడ్డి ల ఆదేశాల మేరకు ఫించన్లు పంపిణీ చేశారు.27వ డివిజన్ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి షేక్ అమానుల్లా, సచివాలయ సిబ్బందితో కలిసి 4 బూతులు తిరిగి వృద్ధులకు,దివ్యాంగులకు, వితంతువులకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేయడం జరిగింది.ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకటో తేదీ వస్తానే అవ్వ తాతల కళ్ళల్లో ఆనందం కనిపిస్తుందన్నారు.వారి దీవెనలు ఎల్లప్పుడూ మన సీఎం నారా చంద్రబాబు నాయుడుకు,మన ఎమ్మెల్యే మాధవి కి ఉంటాయని వారు అన్నారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్ సిక్స్ పథకాలతో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది ప్రశాంత్,పెంచలయ్య, పర్వీన్, హేమంత్ తదితరులు పాల్గొన్నారు

# అసాంఘిక కార్యకలాపాలపై డ్రోన్ కెమెరాల నిఘా



**కడప క్రైమ్ మేజర్‌న్యూస్:** నగరంలో గంజాయి, అసాంఘిక కార్యకలాపాలు, బహిరంగ ప్రదేశాల్లో మద్యపానం సేవించే వారిపై స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తూ డ్రోన్ కెమెరాల ద్వారా సాంకేతిక పరిజ్ఞానం వినియోగిస్తున్నారు. ఎస్.పి నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు వన్ టౌన్ సి.ఐ చిన్నపెద్దయ్య ఆధ్వర్యంలో వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో గంజాయి సేవనం, బహిరంగ మద్యపానం, అసాంఘిక కార్యకలాపాలు జరిగే అనుమానిత ప్రాంతాల్లో దాడులు నిర్వహిస్తున్నారు. అత్యాధునిక డ్రోన్ కెమెరాలతో పాటు పోలీస్ సిబ్బంది రంగంలోకి దిగి జల్లెడపడుతున్నారు. అనుమానిత ప్రాంతాల నుండి పారిపోయిన నిందితులను డ్రోన్ కెమెరాల ద్వారా గుర్తించి వారిని పట్టుకుని చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నారు. సోమవారం పాతబస్‌స్టాండ్, బుగ్గవంక పరీవాహక ప్రాంతం, గుర్రాల గడ్డ, రవీంద్రనగర్ ప్రాంతాల్లో డ్రోన్ కెమెరాలతో నిఘా ఉంచడం ద్వారా అనుమానితులను గుర్తించే చర్యలు చేపట్టారు.

# డిఎంహెచ్ఓ ఆఫీస్‌లో వరల్డ్ ఎయిడ్స్ డే కార్యక్రమం



**కడప రిమ్స్ మేజర్‌న్యూస్ :** వరల్డ్ ఎయిడ్స్ డే సందర్భంగా ఈరోజు కడప డిఎంహెచ్ఓ ఆఫీస్‌లో అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్వో డాక్టర్ నాగరాజు గారు, డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ సీనియర్ సివిల్ జడ్జ్ బాబా ఫక్రుద్దీన్ గారు, అడిషనల్ డిఎం %ఽ% హెచ్ఓ డాక్టర్ రవి బాబు గారు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా, వరల్డ్ ఎయిడ్స్ దినోత్సవం పురస్కరించుకుని విశిష్ట సేవలకు గాను గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్, కడప మైక్రోబయాలజీ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ ఐసిటిసి ఇంచార్జ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ టి. గీతాంజలి గారుకు అతిథుల చేతుల మీదుగా అప్రిసియేషన్ సర్టిఫికేట్ ప్రదానం చేశారు. అలాగే, ఐసిటిసి సెంటర్ సిబ్బంది కౌన్సిలర్ ఇమ్మిడిశెట్టి చంద్రయ్య మరియు ల్యాబ్ టెక్నీషియన్ షేక్ మొహమ్మద్ జాకీర్ కూడా తమ విశేష సేవలకు గుర్తింపుగా సత్కరించబడ్డారు. కార్యక్రమంలో మాట్లాడిన అధికారులు, ఎయిడ్స్ పై అవగాహన పెంపుదల, సమయానుసార వైద్య పరీక్షల ప్రాముఖ్యత, ప్రజలలో అపోహలను తొలగించే విధానాలు, మరియు రోగులను గౌరవంతో చూడాల్సిన అవసరంపై పలు ముఖ్య సూచనలు చేశారు.

# రిమ్స్ కార్మికులకు వేతనాలు చెల్లించాలని డిమాండ్



**కడప రిమ్స్ మేజర్‌న్యూస్ :** కడప: రిమ్స్ ఆసుపత్రిలో శానిటేషన్ విభాగంలో కాంట్రాక్ట్ విధులను నిర్వహిస్తున్న కార్మికులకు గత రెండు నెలలుగా వేతనాలు చెల్లించకుండా కాంట్రాక్టర్లు తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారని రాయలసీమ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి సిద్దిరామయ్య మండిపడ్డారు. సోమవారం ఆర్‌సీపీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడిన ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు. కొత్తగా టెండర్లు పొందిన కాంట్రాక్టర్లు బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి రెండు నెలలు గడిచినా వేతనాలు అందక కార్మికులు కుటుంబ నిర్వహణలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన తెలిపారు. కొత్త కాంట్రాక్టర్ తొలి నెలలో కొన్ని సర్దుబాట్ల కోసం ఆలస్యం చేశారని అనుకుంటే, కనీసం రెండో నెల వేతనాలను తొలి వారంలోనే చెల్లించవలసి ఉందని వ్యాఖ్యానించారు. వేతనాలు అందక ఇళ్ల బాడుగలు, డ్వాక్రా కంతులు, కరెంటు బిల్లులు, సరుకుల కొనుగోలు పెండింగ్‌లో ఉన్నాయని, ఈ నెలలో క్రిస్మస్, నూతన సంవత్సరం పండగలు ఉండడంతో ఖర్చులు అధికమవుతాయని, కార్మికుల ఇబ్బందులను దృష్టిలో ఉంచి వెంటనే వేతనాలు విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మునిరెడ్డి, విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# డ్రైనేజ్ కాలువల్లో పూడికను తొలగించాలి

## నగరపాలక సంస్థ వైద్యాధికారి డాక్టర్ రమేష్



**కడప క్రైమ్ మేజర్‌న్యూస్ :** కడప నగరంలోని అన్ని డివిజన్లో మురికి కాలువలను ఎప్పటికప్పుడు పూడిక తొలగించి శుభ్రపరుస్తూ ఉంచాలని కడప నగరపాలక సంస్థ ప్రజా వైద్యాధికారి సౌధా గిరి రమేష్ శానిటరీ సిబ్బందిని ఆదేశించారు. బుధవారం కడప నగరంలోని 32 వ డివిజన్ లో పర్యటించిన ఆయన పారిశుధ్య కార్మికులకు తగు సూచనలు అందించారు. ఈ సందర్భంగా క్లాప్ ఆటోలు ప్రతి ఇంటి నుండి చెత్తను సేకరించే విధంగా చర్యలు తీసుకోవాలని వారికి తెలిపారు. ప్రజల నుండి ఫిర్యాదులు వచ్చిన వెంటనే వాటిని పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులకు తెలిపారు. శానిటేషన్ సంబంధించి ఏ సమస్యలు ఉన్న ప్రజా వైద్యాధికారి కి గాని కమిషనర్ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. రోడ్లపై ఎక్కడ చెత్త నిల్వ ఉండకుండా మీ పరిధిలో ఎప్పటికప్పుడు తొలగించాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సానిటరీ సూపర్వైజర్లు, ఇన్స్పెక్టర్ లు, సెక్రటరీలు సంబంధిత సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఏ.ఎన్.ఎం లకు పదోన్నతులు కల్పించండి



**కడప టౌన్,మేజర్‌న్యూస్ :** కడప రీజినల్ డైరెక్టర్ డాక్టర్ రామగిడ్డయ్య ను జిల్లా ఏపీ ఎన్.జి.వో అధ్యక్షులు బి. శ్రీనివాసులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు వై. ప్రసాద్ యాదవ్, అనంతపురం జిల్లా అధ్యక్షులు వి.చంద్రశేఖర్ రెడ్డి, కార్యదర్శి డి. చంద్ర మోహన్, కడప జిల్లా కార్యదర్శి నిత్యపూజయ్య,సొసైటీ అధ్యక్షులు వెంకట్ రెడ్డి లు సోమవారం కలిశారు.వీరితో పాటు ప్రొద్దుటూరు అధ్యక్షులు రామ సుబ్బయ్య,జిల్లా మహిళా ఛైర్మెన్ యస్. జమీల బేగం లు కలిశారు. ఆరోగ్య కార్యకర్తల నుండి మహిళా సూపెర్వైజర్స్ గా ప్రమోషన్ ఇవ్వాలని ఆర్డీ ని కోరారు.30 సంవత్సరాల సర్వీస్ చేసిన ఇంత వరకు ప్రమోషన్ రాలేదని జిల్లా అధ్యక్షులు బి. శ్రీనివాసులు, చంద్రశేఖర్ రెడ్డి తెలుపగా స్పందించిన ఆర్.డి. మాట్లాడుతూ త్వరలో సీనియార్టీ లిస్ట్ రెడీ చేస్తామన్నారు.అన్ని క్యాడర్స్ ప్రమోషన్స్ చాలా రోజుల నుండి పెండింగ్ లో ఉన్నాయని వారికి వెంటనే పదోన్నతి ఇవ్వాలని కోరగా.. త్వరలో వారికి పదోన్నతి కల్పిస్తానన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు లక్ష్మీనరసమ్మ, రాజేశ్వరి, నాయకులు మహిళ సిబ్బంది పాల్గొన్నారు

# పట్టణంలో హిందూ సమ్మేళన కార్యక్రమాలు



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** పట్టణ హిందూ సమ్మేళన సమితి ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలో డిసెంబర్ నెలలో ఇరవై ప్రదేశాలలో హిందూ సమ్మేళనాలు జరపడానికి సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పట్టణ హిందూ సమ్మేళన సమితి సమన్వయ కర్త డాక్టర్ వరుణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ హిందువు అంటే ఒక జీవన విధానం అని, హిందూ సమాజ ఐక్యత అవశ్యకత గురించి వివరించారు. అలాగే ఆర్ ఎస్ ఎస్ ప్రాంత ప్రచారక్ లక్ష్మణ్ జీ మాట్లాడుతూ హిందూ సమ్మేళన సభలు ఏవిధంగా జరపాలో వివరించారు. కావున పట్టణంలో జరిగే ఈ కార్యక్రమాలలో హిందూ సంఘాల నాయకులు,కార్యకర్తలు అభిమానులు, హిందూ బంధువులు మరియు పుర ప్రజలు విరివిగా పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రముఖ్ మహేష్, జిల్లా కార్య వాహ ప్రసాద్, నగర ప్రముఖ్ రఘు, సమితి అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, కార్యదర్శి మురికి నాగేశ్వర రావు ఇతర పట్టణ నాయకులు మరియు సమ్మేళన కార్యక్రమాల బాధ్యులు పాల్గొన్నారు.

# సంఘాలు జీవనోపాదులు చేపట్టి అభివృద్ధి చేసుకోవాలి




**బ్రహ్మంగారిమఠం మేజర్‌న్యూస్ :** పొదుపు సంఘాలు జీవనోపాదులు చేపట్టి అభివృద్ధి చేసుకోవాలని డి ఆర్ డి ఎ పిడి రాజ్యలక్ష్మి పేర్కొన్నారు. సోమవారం మండల సమైక్య కార్యాలయంలో అగ్రికల్చర్ ఎలైట్ ప్రొడ్యూసర్ మ్యూచువల్ సొసైటీ ఆధ్వర్యంలో జరిగిన రైతు ఉత్పత్తిదారుల సహకార సంఘం వార్షిక మహాసభ సమావేశానికి ఆమె ముఖ్య అతిధిగా హాజరయ్యారు. మహిళలు మహారాణుల ఎదుగుతున్న ఈ రోజుల్లో ఇలాంటి సంఘాలు వారికి మరింత బలాన్ని ఇస్తాయని ఎంపీడీవో రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమంలో సంఘాల సభ్యులతో పాటు మహిళా సిబ్బంది పాల్గొన్నారు.

# పరి పేతురు పరి పౌలు తిరుణాలకు భారీ బందోబస్తు

## ఎస్సై తిమోతి



**కలసపాడు మేజర్‌న్యూస్ :** నేటి నుంచి జరిగే 138 వ పరి పేతురు పరిపౌలు తిరుణాల ఉత్సవానికి గట్టి బందోబస్తు జిల్లా సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ నచకేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు మైదుకూరు డిఎస్పి రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో పోరుమామిళ్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ హేమ సుందర్ రావు ఆదేశాల మేరకు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశామని కలసపాడు ఎస్సై ఎల్ తిమోతి తెలిపారు 200 మంది పోలీసులు 2 సిఐలు,6 ఎస్సైలు పోలీస్ సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేశామని ఆయన తెలిపారు గిద్దలూరు, పోరుమామిళ్ల నుంచి వచ్చే వాహనాలు గీతాంజలి స్కూల్ కు ఇరువైపులా పార్కింగ్ ఏర్పాటు చేశామని తెలిపారు తిరుణాలకు వచ్చే భక్తులు జాగ్రత్తగా ఉండాలని అనుమానాస్పద వ్యక్తులను గుర్తించి వారిని సంబంధిత పోలీస్ శాఖ వారికి తెలియజేయాలని కోరారు మీ వస్తువులను చిన్నారి పిల్లలను జాగ్రత్తగా ఉంచుకోవాలని తెలిపారు పక్కనే పారుతున్న తెలుగు గంగలోనికి చిన్నపిల్లలు పోకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు

# బద్వేల్ పట్టణ , గ్రామీణ పరిధిలో ప్రమాదాల నివారించేందుకు ప్రత్యేక చర్యలు




**బద్వేల్, మేజర్‌న్యూస్:** బద్వేల్ పట్టణ, గ్రామీణ పరిధిలో ప్రమాదాల నివారించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టేందుకు సోమవారంరెవెన్యూ డివిజన్ అధికారి చంద్రమోహన్ అధ్యక్షతన బద్వేల్ మునిసిపల్ కమీషనర్ నరసింహారెడ్డి , బద్వేల్ పట్టణ మరియు గ్రామీణ సర్కిల్ ఇన్స్పెక్టర్లు లింగప్ప , కృష్ణయ్య , మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శేఖర్, బద్వేల్ డిపో మేనేజర్ నిరంజన్ , నేషనల్ హైవే అధికారులు రాజశేఖర్ తో సమా వేశం నిర్వహించారు. బద్వేల్ పట్టణంనందు యాక్సిడెంట్ జరిగే ప్రమాదకరమైన బ్లాక్ స్పాట్లును గుర్తించి ప్రమాదాలులేకుండా అరికట్టడం.సీట్ బెల్ట్ ,హెల్మెట్ ధరించడంతోపాటు ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అదేవిధంగా పట్టణంలో జీబ్రా క్రాసింగ్ లైన్ లను ఏర్పాటు చేయడం,ట్రాఫిక్ సిగ్నల్ కు సీసీ కెమెరా ఏర్పాటు చేయడం ట్రాఫిక్ వైలేషన్ చేస్తే ఆటోమేటిక్ చలానా జనరేట్ అయ్యేవిధంగా సిస్టం అప్డేట్ చేయడం జరుగుతుందన్నరు.పట్టణ పరిధి లోని ప్రధాన రోడ్లలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడంపాటు.అక్రమ నిర్మాణాలు కట్టినట్లయితే తక్షణమే తొలగించడం ఎవరైనా రోడ్ల పైన ట్రాఫిక్ అంతరాయం కలిగే విధంగా వాహనాలు పార్కు చేస్తే తీసుకెళ్లి పోలీస్ స్టేషన్ ఆవరణము కు తరలించేలా చర్యలు చేపట్టాల పలు అంశాలపై చర్చించుకోవడం జరిగిందన్నారు.

# అర్హుడి ఇంటికే - చంద్రబాబు సంక్షేమం

**వల్లూరులో పెన్షన్ పంపిణీ వేగవంతం**
**ఎమ్మెల్యే పుత్తా ఆదేశాలతో ఇంటింటికీ పెన్షన్**
**పర్యవేక్షణలో – టిడిపి అధ్యక్షుడు లేబాక నాగేశ్వర రెడ్డి..**



**వల్లూరు మేజర్‌న్యూస్ :** కూటమి ప్రభుత్వం చేపట్టిన ఇంటింటికీ పెన్షన్ పంపిణీ కార్యక్రమం వల్లూరు మండలంలో వేగంగా కొనసాగుతోంది, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంకల్పించినట్లు అర్హులైన ప్రతి ఒక్కరికీ వారి ఇంటి వద్దకే పెన్షన్ చేరేలా కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి ప్రత్యేక ఆదేశాలతో వల్లూరు మండల టిడిపి అధ్యక్షుడు, సొసైటీ చైర్మన్ లేబాక నాగేశ్వర్ రెడ్డి గురువారం ఉదయం నుంచి వల్లూరు గ్రామపంచాయతీ పరిధిలో ఇంటింటికీ తిరిగి పంపిణీ ప్రక్రియను పర్యవేక్షించారు, ఈ సందర్భంగా నాగేశ్వర రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న వృద్ధాప్య, వితంతు, వికలాంగ, కిడ్నీ రోగి, నరాల బలహీనత వంటి అన్ని రకాల పెన్షన్లు అర్హులకు ఇంటి వద్దకే చేరేలా ప్రత్యేక చర్యలు చేపట్టామని తెలిపారు, అలాగే అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం, శ్రీశక్తి ఉచిత బస్సు, ఉచిత గ్యాస్ సిలిండర్లు వంటి పథకాలతో ప్రభుత్వం ఇచ్చిన ప్రతి మాటను నెరవేర్చుతున్నదని చెప్పారు, ప్రతి కుటుంబానికి సంక్షేమం చేరాలన్నదే రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి, ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డిల సంకల్పమని, నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో పంపిణీపై క్రమం తప్పకుండా పర్యవేక్షణ కొనసాగుతుందని పేర్కొన్నారు, పెన్షన్ అందిస్తున్న అధికారులతో పాటు మధుసూదన్ రెడ్డి, చిట్టిబాబు, సురేష్, రాజేష్ సుమన్, అబ్దుల్ రసూల్, పెద్దన్న, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ పింఛన్‌తో పేదలకు ఆర్థిక భరోసా: షరాభు నరసింహాచారి



**చెన్నూరు, మేజర్‌న్యూస్ :** పేదలకు ఎన్టీఆర్ పింఛన్ పథకం ఆర్థిక భరోసాను ఇస్తుందని టీడీపీ నాయకుడు షరాభు నరసింహాచారి అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఇంటివద్దకే పంపిణీ చేస్తున్న సామాజిక ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు పుత్తా నరసింహా రెడ్డి,ఎమ్మెల్యే కృష్ణ చైతన్య రెడ్డి ఆదేశాల మేరకు సోమవారం పంపిణీలో పాల్గొని పెన్షన్ దారులకు అందించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి పేద,బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రభుత్వ పథకాలన అర్హులైన ప్రతి ఒక్కరూ వినియోగించుకొని అభివృద్ధి చెందాలన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# ప్రజల సంక్షేమమే... కూటమి ధ్యేయం

**పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో నగర ఉపాధ్యక్షుడు గౌతమ్ కుమార్**



**కడప క్రైమ్, మేజర్‌న్యూస్ :** కడప నియోజకవర్గం లోని 11వ డివిజన్ మృత్యుంజయ కుంటలో సోమవారం ఉదయం 6 గంటల నుండి కడప నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవి రెడ్డి ఆదేశాల మేరకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమం కడప నగర ఉపాధ్యక్షుడు గౌతమ్ కుమార్, 11వ డివిజన్ ఇంచార్జ్ జి.ఎస్ శ్రీనివాసరాజు ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులకు పెన్షన్ పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా నగర ఉపాధ్యక్షుడు గౌతం కుమార్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ముందుకెళుతూ ప్రతినెల 1వ తారీకు పెన్షన్ పంపిణీ చేయడం, ఇచ్చిన ప్రతి హామీని కచ్చితంగా అమలు చేస్తుంది అని, ఇది పేదల సంక్షేమం పట్ల ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిబద్ధతకు ఇది నిదర్శనం అని పేర్కొన్నారు. సంక్షేమ పథకాల ద్వారా పేదలు, వృద్ధులు, వికలాంగులు, మహిళలు, రైతన్నలకు మేలు జరుగుతుందని ప్రజలు కూటమి ప్రభుత్వాన్ని అభినందిస్తున్నారని తెలిపారు. డివిజన్ ఇంచార్జ్ శ్రీనివాస్ రాజు మాట్లాడుతూ గత పాలకుల నిర్లక్ష్యం వల్ల కడప నియోజవర్గం పూర్తిస్థాయిలో అభివృద్ధికి ఆమడ దూరంలో ఉండేదని కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎమ్మెల్యే మాధవి రెడ్డి పూర్తిస్థాయిలో అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేసి ముందుకెళ్తుందని తెలిపారు. నియోజవర్గంలో ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ముందుకెళ్తున్న శాసనసభ్యురాలు మాధవి రెడ్డి ఆధ్వర్యంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో నగరపాలక సంస్థ పై టిడిపి జెండాను ఎగరవేస్తామని మేయర్ పీఠాన్ని గెలిచి తీరుతామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు చంద్రరాజు, 218 బూతు ఇంచార్జ్ జి, వేణుగోపాల్, విశ్వనాథ్, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 6,9 తేదీలలో డిగ్రీ, పీజీ పరీక్షలు

**వై.వి.యు,పెండ్లిమర్రి మేజర్‌న్యూస్:** దిత్వా తుఫాను కారణంగా వాయిదా పడిన యోగివేమన విశ్వవిద్యాలయ డిగ్రీ, పీజీ పరీక్షల నూతన తేదీలను విశ్వవిద్యాలయ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ కె.ఎస్.వి. కృష్ణారావు సోమవారం ప్రకటించారు. డిసెంబర్ 1,వ తేదీన డిగ్రీ వారికి జరగాల్సిన పరీక్షను ఈ నెల 6,వ తేదీ ఉదయం నిర్వహిస్తున్నామన్నారు. పోస్ట్ గ్రాడ్యుయేషన్, ఇంటిగ్రేటెడ్ పీజీ విద్యార్థులకు ఈనెల 9,వ తేదీ ఉదయం పరీక్ష నిర్వహిస్తున్నామని తెలిపారు. విద్యార్థులు వారి వారి తేదీల్లో పరీక్షలకు హాజరుకావాలని సీ.ఈ సూచించారు.

# కేంద్ర ప్రభుత్వ సబ్సిడీ పథకాల పై డ్వాక్రా మహిళలకు అవగాహన కార్యక్రమం



**వేముల మేజర్‌న్యూస్:** వేముల మండలం లోని స్థానిక వేముల లో ఉన్నటువంటి శ్రీ శక్తి భవనం నందు వేముల వెలుగు అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ ఆంజనేయులు ఆద్వర్యం లో సోమవారం కేంద్ర ప్రభుత్వ సబ్సిడీ పథకాల పైన డ్వాక్రా మహిళలకు అవగాహన కార్యక్రమం చేపట్టి అవగాహన కల్పించారు. ప్రధానమంత్రి ఎంప్లాయిమెంట్ జనరేషన్ ప్రోగ్రాం మరియు ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకం,ప్రధానమంత్రి ఫార్మలైజేషన్ ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్స్ అమలుకు అవసరమైన డాకుమెంట్స్, అమలు విధానాల పైన డ్వాక్రా మహిళలకు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ పథకాలను సద్వినియోగం చేసుకొని సుస్థిరమైన జీవనోపాధిని పొంది ఆదాయం పెంచుకోవాలని వారు కోరారు.ఈ కార్యక్రమం లో మహిళలు సిబ్బంది జ్యోతి,జై పాల్ ఉన్నారు.

# క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతం లక్ష్యం

**కూటమినేతల దౌర్జన్యాలను కలసికట్టుగా ఎదుర్కొందాం**
**వైసీపీ కమిటీల నియామక అవగాహన సమావేశం**




**కడప ప్రతినిధి – మేజర్‌న్యూస్:** క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని వైసీపీ జిల్లా అధ్యక్షులు పి రవీంద్రనాథ్ రెడ్డి కోరారు. సోమవారం కడప నగరంలోని శివ ప్రియ కళ్యాణ మండపంలో కడప నియోజకవర్గం జోన్, డివిజన్ కమిటీల నియామక అవగాహన సమావేశం నిర్వహించారు.పార్టీ జిల్లా అధ్యక్షులు పి.రవీంద్రనాథ్ రెడ్డితో పాటు రాజంపేట పార్లమెంట్ పరిశీలకులు కె.సురేష్ బాబు, మాజీ డిప్యూటీ సీఎం అంజద్ భాష, ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి, పార్టీ ఎస్ఈసీ మెంబర్ మా సీమ బాబు, కడప నగర ఇంచార్జ్ మేయర్ ముంతాజ్ బేగం, డిప్యూటీ మేయర్ నిత్యానంద రెడ్డి, ఈస్ట్ జోన్ అధ్యక్షులు పెద్దిరెడ్డి రామ్మోహన్ రెడ్డి, కార్పొరేటర్లు, పార్టీ డివిజన్ ఇన్చార్జిలు, కో ఆప్షన్ మెంబర్లు, అనుబంధ సంఘాల నాయకులు, నాయకురాలు, ఇతర వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా రవీంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వంలో అవినీతి, అక్రమాలు పెరిగిపోయాయని, టిడిపి నాయకులు దోపిడీకి అడ్డు అదుపు లేకుండా పోయిందని ఆరోపించారు. ప్రజలను మోసం చేసి చంద్రబాబు నాయుడు మోసపూరితపు వాగ్దానాలతో పాలన సాగిస్తున్నారని ఆరోపించారు. సంక్షేమ పథకాల అమలులో గత వైసిపి ప్రభుత్వానికి ప్రస్తుత ప్రభుత్వానికి ఉన్న తేడాను ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. వచ్చే ఎన్నికలలో కూటమి ప్రభుత్వానికి గట్టి గుణపాఠం చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని రవీంద్రనాథ్ రెడ్డి హెచ్చరించారు. కడప ఈస్ట్ జోన్ అధ్యక్షులు పెద్దిరెడ్డి రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రతి కార్యకర్త పార్టీని బలోపేతం చేసేందుకు శ్రమించాలని పిలుపునిచ్చారు. అధినేత వైయస్ జగన్ ఆదేశాల శిరోధార్యంగా పని చేయాలన్నారు. కూటమినేతల దౌర్జన్యాలను కలసికట్టుగా ఎదుర్కోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సమావేశంలో వైసిపి ముఖ్య నాయకులు ప్రసంగించారు.

# అర్హులైన ప్రతి లబ్దిదారునికి సామాజిక ఫించన్లు

**ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి**



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** అర్హులైన ప్రతి లబ్దిదారునికి సామాజిక ఫించన్లు అందించడమే కూటమి ప్రభుత్వం ధ్యేయమని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజు లరెడ్డి తెలిపారు. సోమవారం మున్సిపాలిటీ పరిధిలోని 39,40వ వార్డులలో లబ్ధిదారుల ఇంటి దగ్గ రకు వెళ్ళి ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. 39 వార్డు టీడీపీ నాయకులు చెంగా సిద్దయ్య, బొర్రా రామాంజనేయులు, రాము, వరుణ్, వరదరాజులు, సోమా రవి, కన్నయ్య, శివ, సంజీవ రాయుడు తదితరులు, 40 వ వార్డు టీడీపీ నాయకులు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కొండయ్య, అంజనమ్మ, శిలివేరు వెంకటసుబ్బయ్య, బాబు, శీను, ప్రసాద్, లక్ష్మయ్య, రాము, హైమవతి, తిరుమలమ్మ, వెంకటలక్ష్మి, సుబ్బయ్య, నాగరత్నమ్మ, గంగులమ్మ తదితరులు పాల్గొని ఫించన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో షేక్ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ముక్తియార్, తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు చల్లా రాజగోపాల్ యాదవ్, పట్టణ ప్రధాన కార్యదర్శి నల్లబోతుల నాగరాజు, మాజీ కౌన్సిలర్ వద్ది బాలుడు, టీడీపీ మాజీ పట్టణ అధ్యక్షుడు ఇవి సుధాకర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆసం రఘురామి రెడ్డి, టౌన్ బ్యాంక్ చైర్మన్ బొగ్గుల సుబ్బారెడ్డి, బొల్లవరం శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థాన చైర్మన్ దాదిరెడ్డి సత్యనారాయణ రెడ్డి, కౌన్సిలర్ కమాల్ బాషా, రామలింగారెడ్డి, కామిశెట్టి బాబు, బీజేపీ పట్టణ అధ్యక్షుడు నరేంద్ర, జనసేన జిలాన్, మాజీ కౌన్సిలర్ సోమా బాలయ్య, టీడీపీ పట్టణ ఆర్గనైజింగ్ సెక్రటరీ గంజికుంట ఆంజనేయులు, మోతుకూరి వెంకటసుబ్బయ్య, పల్లా సురేష్, వద్ది ఓబులేసు, పొట్టిపాటి గంగాధర్, రాచమల్ల సీను, శివాలయం దేవస్థాన డైరెక్టర్ సోమా తిరుమలనాథ్, టీడీపీ పట్టణ కార్యదర్శి జయసింహ, నాగార్జున, వెలవలి ప్రతాప్ రెడ్డి, వెలవలి మౌలాలి, రామకృష్ణ, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# దువ్వూరు మండలంలో 94% పింఛన్లు పంపిణీ

## ఎంపీడీవో జె. సుబ్బారెడ్డి



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** దువ్వూరు మండలంలో 95% పింఛన్లను పంపిణీ చేసినట్లు మండల అభివృద్ధి అధికారి జె.సుబ్బారెడ్డి తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ మండలంలో 7106 మంది పింఛన్ల గాను మూడు కోట్ల ఐదు లక్షల 59 వేల రూపాయలు నగదును సచివాలయ సిబ్బందికి అందజేశామన్నారు. సోమవారం సాయంత్రానికి 95 శాతం పింఛన్లను పంపిణీ చేసినట్లు ఎంపీడీవో తెలిపారు. మిగతా వారికి రేపు మరియు ఎల్లుండి పంపిణీ చేస్తారని ఎంపీడీవో తెలిపారు. పింఛన్ పంపిణీ కార్యక్రమంలో 130 మంది సచివాలయ సిబ్బంది పింఛను పంపిణీ చేశారని ఆయన తెలిపారు. సంజీవరెడ్డి పల్లె గ్రామంలో పింఛన్ల పంపిణీలో పాల్గొన్న ఎంపీడీవో సుబ్బారెడ్డి, పంచాయతీ కార్యదర్శి సత్యావాణి తదితరులు పాల్గొన్నారు.

# గ్రావెల్ గుంతలు పూర్చి రైతులకు న్యాయం చేయాలని వినతి



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** దువ్వూరు మండలం లోని నీలాపురం గ్రామ రైతులమైన మాకు నీలాపురం గ్రామ రెవెన్యు పోలము నందు మాకు అందరికి తండా వైపు పోలాలు కలవు. విషయుము ఏమనగా నీలపురం తండా సమీపం దగ్గర కొంత మంది 301 సర్వేనెంబర్ లో కొన్ని నెలలుగా గ్రావెల్ తోలుతున్నారు. దాని వలన పెద్ద గుంత ఏర్పడి తెలుగుగంగ నుంచి లీకైన నీల్లు, . ఆ గుంతలో నుంచి నీళ్లు ఊరు తున్నాయి. దీనివలన జెస్టాది సుబ్బరాయుడు అనేరైతు ఆ నీటిని రోడ్డుకు గండిపెట్టి పైపు వేసి మిగతా పొలాల మీద వదులు తున్నాడు. దీని వలన చాలా మంది రైతుల పంటలు నీరు ఎకువ కావడంతో పంటలు దెబ్బతింటూనాయి. గతంలో ఎప్పుడు నీళ్లు వచ్చేవి కావు, వర్షం పడిన నీళ్లు కాలువ వెంట పోయి ఎటువంటి నష్టం వచ్చేది కాదు, కావున రైతులమైన మాపై దయ ఉంచి గండిని పూర్చి గ్రావెల్ తోలకుండా ఆపుతారని తహసీల్దార్ సంజీవరెడ్డికి రైతుతెలిపారు. మా అందరిపోలాలు పట్టా భూములు, అయితే 301 సర్వేనెంబరు లో గ్రావెల్ తోలు స్థలమును గతంలో తండావాసులకు డికెటి పట్టాలు ఇచ్చినారు అని నీలాపురం గ్రామస్తులు శివశంకర్ రెడ్డి, యం. రాజశేఖరరెడ్డి,యం.విజయభాస్కర్ రెడ్డి, డి. బాల కృష్ణారెడ్డి,వెంకటయ్య, జి. సుదీర్ లు తెలిపారు. ఈ విషయమై తహసిల్దార్ సంజీవరెడ్డి మాట్లాడుతూ అక్కడ ప్రదేశం పరిశీలించి రైతులకు న్యాయం చేస్తారని తెలిపారు

# పింఛన్ల పంపిణీలో పాల్గొన్న పిడి



**బ్రహ్మంగారిమఠం మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సామాజిక పింఛన్ల పంపిణీ లో డియర్ డిఆర్డిఏ పిడి రాజ్యలక్ష్మి పాల్గొన్నారు. నరసన్న పల్లె గ్రామానికి చెందిన సన్న బోయిన ధనలక్ష్మి అనే ధనలక్ష్మి అనే దివ్యాంగురాలికి 15000 పింఛన్లు ఆమె ఎంపీడీవో రామచంద్ర రెడ్డి తో కలిసి అందజేశారు. కార్యక్రమంలో వెలుగు ఏపి ఎం ఓబులేసు వెలుగు సిబ్బంది ఉన్నారు.

# ఎస్సార్ మార్ట్ సూపర్ మార్కెట్ ప్రారంభించిన ఎమ్మెల్యే

**మైదుకూరు మేజర్‌న్యూస్ :** మైదుకూరు పట్టణంలోని ఏపీఎస్ఆర్టీసీ బస్టాండ్ ఆవరణంలో బుధవారం ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ చేతుల మీదుగా ఎస్సార్ మార్ట్ సూపర్ మార్ట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన సరసమైన ధరలకు నిత్యవసర సరుకులు అందించాలన్నారు. మైదుకూరు ప్రధాన నగరంలో ఇలాంటి మాటలు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ప్రజలకు నాణ్యమైన సరుకులను సరసమైన ధరలకు అందించినప్పుడే ఒక బ్రాండ్ గా నిలబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు దాసరి బాబు, మార్కెట్ యార్డ్ చైర్మన్ ఏపీ రవీంద్ర, చాపాడు మాజీ మండల అధ్యక్షుడు యాపర్ల వెంకటసుబ్బారెడ్డి, పాలమాబు, ధనపాల జగన్ తదితర టిడిపి నాయకులు కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.



# పెన్షన్ పంపిణీలో టిడిపి నేతలు



కలసపాడు: మేజర్ న్యూస్: కలసపాడు మండలంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎన్. టీ.ఆర్.భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో సోమవారం ఉదయం నుండి సచివాలయం సిబ్బంది మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీల్లోని పెన్షన్ దారులకు ఉదయం నుంచి పంపిణీ చేపట్టారు. ఈ కార్య క్రమంలో మండలంలోని తెల్లపాడులో యస్సీ కాలనీ లో టిడిపి యస్.సి.సెల్ జిల్లా కార్యదర్శి ఒద్దెపోగు సత్యం, ఎం.ఆర్.పి.ఎస్.కలసపాడు మండల అధ్యక్షుడు ఓద్దెపోగు తిమోతి, తెల్లపాడు వి.ఆర్.ఓ. చిన్నయ్య, గ్రామ పంచాయతీ కార్యదర్శి కాశయ్య, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా కలసపాడు తో పాటు అన్ని గ్రామాల్లో పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు సచివాలయం సిబ్బంది, టిడిపి నాయకులు కార్యకర్తలు యువత అభిమానులు పాల్గొన్నారు.

# వైకాపా యువ నాయకులు ముస్కీన్ వల్లి తల్లి ఖాజాబీ మృతి

## ఖాజాబీ భౌతికకాయానికి నివాళులు అర్పించిన కన్వీనర్, జడ్పీటీసీ,ఎంపీపీ

**వేముల మేజర్‌న్యూస్ :** వేముల మండలం లోని స్థానిక వేముల కి చెందిన వైకాపా యువ నాయకుడు,ముస్లిం మైనారిటీ నేత మూస్కిన్ వల్లి తల్లి ఖాజాబీ ఆదివారం రాత్రి ఆకస్మికంగా కన్నుమూయడంతో విషయం తెలుసుకున్న వేముల మండల వైకాపా కన్వీనర్ నాగేళ్ల సాంబశివారెడ్డి,జడ్పిటిసి కొకటం వెంకట బయపు రెడ్డి,వేముల ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకటనారాయణ,మాజీ పిసిబి డైరెక్టర్ మరక శివకృష్ణారెడ్డిలు సోమవారం ఉదయం వారి నివాసం వద్ద ఖాజాబీ భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి భరోసా కల్పించారు,ఖాజాబీ కుమారుడు ముస్కిన్ కి అన్నివిధాల అండగా ఉంటాం అని దైర్యం గా ఉండాలి అని వారు దైర్యం చెప్పరు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ చందామల్ రెడ్డి,పోరెడ్డి రాఘవరెడ్డి,వేముల సర్పంచ్ నాగప్ప,చందా శివారెడ్డి,వైకాపా నాయకులు మరియు తదితరులు ఉన్నారు.



# విభజన హామీలు అమలుకు ఎంపిలు పోరాడాలి : ఏపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి డా.ఎన్.తులసిరెడ్డి

**వేంపల్లె మేజర్‌న్యూస్:** విభజన హామీలతో పాటు రాష్ట్రానికి ప్రత్యేక హొదా అమలు ఏపి రాష్ట్ర ఎంపీలు పోరాడాలని ఏపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి డా.ఎన్.తులసిరెడ్డి సూచించారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గతంలో యూపీఐ ప్రభుత్వం నవ్యాంధ్ర కు మూడు వరాలు ఇచ్చిందన్నారు. అవి అమలై ఉండింటే నవ్యాంధ్ర స్వర్ణాంధ్ర అయి ఉండేదన్నారు. తిరుమల శ్రీవారి సాక్షిగా ప్రత్యేక హొదా పదేళ్లు అమలు చేస్తామని మోడీ ప్రకటించారని, అధికారంలోకి వచ్చాక ముగిసిన అధ్యాయం అని చెప్పడం శోచనీయం అన్నారు. విభజన చట్టంలో పేర్కొన్న అంశాలపై అతిగతి లేదన్నారు. రాయలసీమ, ఉత్తరాంధ్రకు బుందేల్ ఖండ్ తరహా ప్రత్యేక అభివృద్ధి ప్యాకేజీ నిధులివ్వాలని, ఆ నిధులు ఇవ్వకుండా మోడీ ప్రభుత్వం తీరని అన్యాయం చేసిందని మండిపడ్డారు. అలాగే రాష్ట్రంలో రైతుల పరిస్థితి కడు దయనీయంగా ఉందని, ఏ పంటకు గిట్టుబాటు ధర లేక రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారన్నారు. ఇటీవల తుఫాన్ కారణంగా రాష్ట్రాన్ని



అపారమైన నష్టం జరిగిందని, కేంద్రం నుంచి పైసా సహాయం లేదన్నారు. పార్లమెంటు శీతకాలం సమావేశాల్లో ఈ అంశాలపై ఎంపి లు లేవనెత్తి పరిష్కారించాలని తులసిరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు ప్రసాద్ గౌడ్, విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మునిసిపల్ చైర్మన్ రంగసింహకు నివాళులు

**మైదుకూరు మేజర్‌న్యూస్ :** ప్రముఖ వైద్యులు మైదుకూరు మొట్ట మొదటి మున్సిపల్ చైర్మన్ డాక్టర్ రంగసింహ మృతి పట్ల మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వారి మృత దేహానికి



పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం తెలుగుదేశం పార్టీకి సేవలు అందించి మున్సిపల్ చైర్మన్ గా ప్రజలకు చేసిన సేవలను కొనియాడారు. ఆయన మృతి బాధాకరమన్నారు. ఆయన సేవలు చిరస్మరణీయమన్నారు. ఆయన మృతి పట్ల వారికి వారి కుటుంబానికి దేవుడు మనోధైర్యాన్ని కల్పించాలని సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆకుల కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# లింగ సమానత్వంపై అవగాహన



**వేంపల్లె మేజర్‌న్యూస్:** లింగవివక్ష నిర్మూలనకు, సమానత్వంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు మండల సమాఖ్య అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ వెంకటేశ్వర రావు అన్నారు. సోమవారం స్థానిక వెలుగు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎస్సై తిరుపాల్ నాయక్ హజరై మాట్లాడారు. మహిళల బధ్రత కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని, రూపొందించిన శక్తి యాప్ ద్వారా రక్షణ పొందవచ్చని సూచించారు. ఏపిఎం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ లింగ సమానత్వం ప్రోత్సాహించేందుకు జెండర్ కాంపెయిన్ ముఖ్య ఉద్దేశమన్నారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ డా.స్వర్ణలత మాట్లాడుతూ బాల్య వివాహాలు అరికట్టేందుకు కృషి చేయాలని, ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కమ్యూనిటీ కోఆర్డినేటర్ రామలింగయ్య, సీసిలు అనిల్, బాబు, జయలక్ష్మి, సదాశివుడు, రెడ్డయ్య, అకౌంటెంట్ వీరాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు

### మైదుకూరు అర్బన్ ఇన్స్పెక్టర్ కె.రమణారెడ్డి



**మైదుకూరు మేజర్‌న్యూస్ :** మైదుకూరు మండల పరిధిలో గంజాయి, డ్రగ్స్, అసాంఘిక కార్యకలాపాలు, బహిరంగ ప్రదేశాల్లో మద్యపానం సేవించే వారిపై కఠిన చర్యలు తప్పవని పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ కె. రమణారెడ్డి తెలిపారు. సోమవారం పోలీస్ అధికారులు సిబ్బంది ద్వారా స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తూ, డ్రోన్ కెమెరాల ద్వారా సాంకేతిక పరిజ్ఞానం వినియోగిస్తున్నారు. జిల్లా ఎస్.పి శ్రీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ ఆదేశాల మేరకు మైదుకూరు డి.ఎస్.పి శ్రీ జి.రాజేంద్ర ప్రసాద్ పర్యవేక్షణలో మైదుకూరు అర్బన్ సి.ఐ కె .రమణా రెడ్డి ఆధ్వర్యంలో మైదుకూరు అర్బన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి సేవనం, బహిరంగ మద్యపానం, అసాంఘిక కార్యకలాపాలు జరిగే అనుమానిత ప్రాంతాల్లో దాడులు నిర్వహించారు. అత్యాధునిక డ్రోన్ కెమెరాలతో పాటు పోలీస్ సిబ్బంది రంగంలోకి దిగి జల్లెడ పడుతూ దాడులు చేస్తూ నిందితులను గుర్తించే కార్యక్రమం చేపట్టారు. అనుమానిత ప్రాంతాల నుండి పారిపోయిన నిందితులను డ్రోన్ కెమెరాల ద్వారా గుర్తించి వారిని పట్టుకుని కౌన్సిలింగ్ మరియు వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నారు. సోమవారం ప్రొద్దుటూరు రోడ్డు, జగనన్న కాలనీ, కొత్త బైపాస్, నంద్యాల రోడ్డు తదితర ప్రాంతాల్లో డ్రోన్ కెమెరాలతో నిఘా ఉంచడం ద్వారా అనుమానితులను గుర్తించే చర్యలు చేపట్టారు.

## వైసీపీ నాయకులే అభివృద్ధి నిరోధకులు



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** అభివృద్ధి నిరోధకులు వైసీపీ వారే అని కౌన్సిలర్ వంగనూరు మురళీధర్ రెడ్డి స్పష్టం చేశారు. సోమవారం స్థానిక నెహ్రూ రోడ్డు లోని టిడిపి కార్యాలయంలో ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ అభివృద్ధి నిరోధకులు ఎవరో వైసీపీ నాయకులు ఆత్మ విమర్శ చేసుకోవాలని తెలిపారు. రోడ్ల పై రోడ్డు, కాల్వల పై కాల్వలు వేసి మున్సిపాలిటీ పరిధిలో అన్ని వార్డులను భ్రష్టు పట్టించలేదా అని ప్రశ్నించారు. ప్రొద్దుటూరు మున్సిపాలిటీలో డబ్బు దోచుకోవడం బంగారు రెడ్డే నేర్పారని, అటువంటి వ్యక్తి ప్రొద్దుటూరు మున్సిపాలిటీని అభివృద్ధి చేసినట్లు మాట్లాడటం, సిబ్బంది పై కపట ప్రేమ చూపడం సిగ్గు చేటన్నారు. ప్రజలు వైసీపీ నాయకుల గురించి తెలిసే గత ఎన్నికల్లో బుద్ధి చెప్పారన్నారు. మున్సిపల్ వైస్‌ఛైర్మన్ బంగారు రెడ్డి స్థాయికి తగ్గట్లు హుందాగా వ్యవహరించాలని, ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి వయస్సుకు కూడా గౌరవం ఇవ్వకుండా ఏకవచనంతో మాట్లాడటం, ఆయనకు మతి భ్రమించిందని మాట్లాడటం సబబు కాదన్నారు. కానీ ఎమ్మెల్యే కు కాకుండా ఓటమి చెందిన వైసీపీ నాయకులకే అని వివరించారు. తాము కూడా ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డిని చూసి హుందాగా వ్యవహరిస్తున్నామని వివరించారు. కమిషనర్ సిసి ని సస్పెండ్ చేస్తే ఎస్సీ అని సస్పెండ్ చేశారని వ్యాఖ్యానించారని, ఉద్యోగుల కులం విషయాలు ఎక్కడైనా ప్రస్తావిస్తారా అని ప్రశ్నించారు. ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి రిజిస్టర్ ఆఫీసుకి సంబంధించి మున్సిపల్ స్థలం కేటాయించారని, పట్టణ ప్రజల కోసమే ఈ పని చేశారే కానీ ఆయన స్వలాభం కోసం కాదనీ వివరించారు. కూరగాయల మార్కెట్‌ను అనిబిసెంట్ మున్సిపల్ హైస్కూల్ లో ఏర్పాటు చేసి వైసీపీ వారు డబ్బు దండుకున్న చందంగా ఎమ్మెల్యే వ్యవహరించలేదని స్పష్టం చేశారు. ప్రమాణాలు ప్రమాణాలు అని మాట్లాడే బంగారు రెడ్డి నందం సుబ్బయ్య హత్య కేసు విషయంలో ప్రమాణం చేయడానికి సిద్ధమా అని సవాల్ విసిరారు. ప్రొద్దుటూరు పట్టణ టిడిపి ప్రధాన కార్యదర్శి నల్లబోతుల నాగరాజు కౌన్సిలర్ జిలానీ బాష పాల్గొన్నారు.

## ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన

### ర్యాలీ నిర్వహించిన పాలిటెక్నికల్ విద్యార్థులు




**కమలాపురం మేజర్‌న్యూస్ :** ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం 2025 సందర్భంగా మండల పరిధిలోని గవర్నమెంట్ పాలిటెక్నిక్ కళాశాల అధ్యాపకులు మరియు విద్యార్థులు హెచ్ఐవీ/ఎయిడ్స్‌పై అవగాహన కల్పించే ర్యాలీని నిర్వహించారు. ప్రిన్సిపాల్ డి. సత్యనారాయణ రెడ్డి ముందుగా విద్యార్థులకు ప్రతిజ్ఞ చేయించి, ఎయిడ్స్‌పై అవగాహన, బాధ్యత, వివక్ష లేకుండా ప్రవర్తించాలనే సంకల్పాన్ని తీసుకున్నారు. ఈ కార్యక్రమాన్ని మదర్ థెరిసా సేవా సమితి చారిటబుల్ ట్రస్ట్, సహకారంతో నిర్వహించారు. ఈ సందర్భంగా సమితి తరపున విజయ్ కుమార్ మరియు ట్రస్ట్ సభ్యులు ర్యాలీలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ సి. మధు మరియు ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ ఎస్. లలితా,కళాశాల ప్రాంగణం నుండి ప్రారంభమైన ర్యాలీ ప్రధాన వీధుల మీదుగా సాగి ప్రజల్లో ఎయిడ్స్‌పై అవగాహన పెంచే నినాదాలతో కొనసాగింది. ప్రిన్సిపాల్ విద్యార్థుల్లో ఆరోగ్య చైతన్యం, సామాజిక బాధ్యత పెంపొందించడం ముఖ్యమని పేర్కొన్నారు. అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు మరియు ట్రస్ట్ సభ్యులు కలిసి కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు

## హెచ్ఐవి రహిత సమాజాన్ని నిర్మిద్దాం

### - ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ కుమారస్వామి గుప్తా



**వేంపల్లె మేజర్‌న్యూస్ :** హెచ్ఐవి ఎయిడ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దామని ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ కుమారస్వామి గుప్తా పిలుపునిచ్చారు. సోమవారం ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ప్రస్తుతం ఎయిడ్స్ వ్యాధికి నివారణ లేదని, నియంత్రణ ఒక్కటే మార్గమని విధ్యార్థులకు అవగాహన కల్పించారు. హెచ్ఐవి ఎయిడ్స్ నిర్మూలనపై ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందని, పలు జాగ్రత్తలతో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఓ డా.రవికుమార్, అకాడమిక్ డీన్ రమేష్ కైలాస్, పరిక్షల విభాగం అధికారి అరుణ్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా.జె.దీప్తి, పిఆర్ఓ తిరుపతి రెడ్డి, తదితర అధికారులు పాల్గొన్నారు.

## హెచ్ఐవి ప్రభావితుల పట్ల వివక్షను తొలగించాలి : సీనియర్ సివిల్ జడ్జి షేక్ బాబా ఫక్రుద్దీన్

**కడప టౌన్, మేజర్‌న్యూస్ :** సమాజంలో హెచ్ఐవి ప్రభావితుల పట్ల వివక్షను పూర్తిగా తొలగించడం ప్రతి పౌరుడి బాధ్యత అని.. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ, సీనియర్ సివిల్ జడ్జి షేక్ బాబా ఫక్రుద్దీన్ పేర్కొన్నారు. సోమవారం "ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం" సందర్భంగా.. ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ మరియు నివారణ సంస్థ ఆధ్వర్యంలో, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సమన్వయంతో కడప మున్సిపల్ ఆఫీసు నుండి డిఎంహెచ్ఓ కార్యాలయం వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు.అనంతరం డిఎంహెచ్ఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన డ్జి మాట్లాడుతూ.. హెచ్ఐవి ప్రభావితులు కూడా చట్టపరంగా సమాన హక్కులు కలిగినవారేనని, ఈ హక్కులను 2017 సవరణ చట్టం బలపరుస్తుందన్నారు. సమాజంలో హెచ్ఐవి ప్రభావితుల పట్ల వివక్షను పూర్తిగా తొలగించడం మన అందరి బాధ్యత అన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నాగరాజు మాట్లాడుతూ.. వర్ష పరిస్థితులు ఉన్నప్పటికీ కళాశాలలు, వైద్య సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు పెద్ద ఎత్తున పాల్గొనడం అభినందనీయం అన్నారు. అధికారులు ప్రజలను హెచ్ఐవి పై అవగాహన పెంపొందించుకోవాలని, అపోహలు, వివక్షలు నిర్మూలించాలని, ప్రభుత్వ ఆరోగ్య సేవలను పూర్తిగా వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. అదనపు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. రవిబాబు మాట్లాడుతూ, ప్రతి ఒక్కరు హెచ్ఐవి/ఎయిడ్స్ పై సరైన అవగాహన కలిగి ఉండటం అత్యంత అవసరమన్నారు. అధికారులు ప్రజలను హెచ్ఐవిపై అవగాహన పెంపొందించుకోవాలని, అపోహలు, వివక్షలు నిర్మూలించాలని, ప్రభుత్వ ఆరోగ్య సేవలను పూర్తిగా వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.జిల్లా ప్రోగ్రాం అధికారి భాస్కర్ మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ నియంత్రణ మండలి లక్ష్యాల సాధన కోసం నిరంతర చర్యలు చేపడుతోందన్నారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉచిత హెచ్ఐవి పరీక్షలు, కౌన్సిలింగ్ సేవలు, ఏ.ఆర్.టీ. చికిత్సలు అందుబాటులో ఉన్నాయన్నారు. హెచ్ఐవి పాజిటివ్‌గా నిర్ధారణైన వారికి అందించే ఉచిత యాంటీ-రెట్రోవైరల్ థెరపీ వారి ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో, వైరల్ లోడ్ తగ్గించడంలో, సాధారణ జీవితం గడపడంలో కీలకమని తెలిపారు.ఈ సందర్భంగా ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వివిధ రకాల పోటీల్లో గెలుపొందిన వాలంటీర్లు, విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థలకు సర్టిఫికెట్లు, గుర్తింపు షీల్డ్‌లు అందజేశారు అలాగే హెచ్ఐవి వారికి పౌష్టికాహారం అందిస్తున్న భారతి, మరియు వికాశిత ఫౌండేషన్ వారిని సన్మానించడం జరిగింది .ఈ సమావేశంలో డెమో భారతి, రిటైర్డ్ హెచ్.ఈ.ఓ గుణశేఖర్ ,సి.ఎస్.సి.ప్రెసిడెంట్ ఉష రాణి, ప్రివెన్షన్ ఆఫీసర్ ఆనంద్ కుమార్ పాల్గొనగా.. ర్యాలీ కార్యక్రమంలో విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ఏఆర్టీసెంటర్లు, ఆశా వర్కర్లు పాల్గొని విజయవంతం చేశారు




## వడ్డీ లేకుండా ఇంటి పన్నులు చెల్లించుటకు ఈనెల 31 చివరి గడువు

### పురపాలక కమిషనర్ రంగస్వామి

మైదుకూరు మేజర్ న్యూస్ : ఇంటి పన్నులపై ఎలాంటి అపరాధ రుసుము లేకుండా డిసెంబర్ 31 తేదీ చివరి గడువు అని మైదుకూరు పులపాలక కమిషనర్ రంగస్వామి తెలిపారు. ఈ నెలాఖరు లోపు పన్నులు చెల్లించినట్లతే వడ్డీ లేకుండా మినహాయించడమైనదని తెలిపారు.పన్నులు వసూలు చేయు సిబ్బంది కూడా ఈ నెల ఆఖరు లోపు వడ్డీ లేకుండా పన్నులు చెల్లించవచ్చు అనే విషయాన్ని ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.డిసెంబర్ తరువాత నుండి వడ్డీతో చెల్లించ వలసి వుంటుంది కావున పన్ను బకాయిదారులందరు కూడా అన్నీ రకాల పన్నులు ఈ నెలాఖరు లోగా తప్పక చెల్లించి పురపాలక సంఘం అభివృద్ధికి సహకరిం చాలని కోరారు.అన్ని సచివాలయాలలో పన్నుల వసూళ్లు కొరకు కౌంటర్లు ఏర్పాటు చేయడము జరిగిందన్నారు.అంతే కాకుండా ఆన్లైన్ మరియు ఫోన్ పే ద్వారా కూడా చెల్లించవచ్చునన్నారు.

## పీజీ పరీక్షల్లో డాక్టర్ ఎమ్. సంధ్యారాణికి రాష్ట్రంలో ప్రథమ స్థానం



కడప రిమ్స్ మేజర్‌న్యూస్ : అక్టోబర్ నెలలో నిర్వహించిన డాక్టర్ ఎన్టీఆర్ యూనివర్శిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్ పీజీ పరీక్షలలో, కడప రిమ్స్ మెడికల్ కాలేజీ అనస్థీషియా విభాగానికి చెందిన పోస్ట్ గ్రాడ్యుయేట్ వైద్య విద్యార్థిని డాక్టర్ ఎమ్. సంధ్యారాణి రాష్ట్రవ్యాప్తంగా అత్యధిక మార్కులు 637/800 సాధించి ప్రథమ ర్యాంకును దక్కించుకున్నారు. ఈ ప్రతిభకు గుర్తింపుగా ఆమె యూనివర్శిటీ గోల్డ్ మెడల్కు ఎంపికైనట్లు మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ జమున గారు తెలిపారు. డాక్టర్ సంధ్యారాణి సాధించిన ఈ విజయం విద్యార్థులు, అధ్యాపకులు మరియు రిమ్స్ సంస్థకు గర్వకారణమని ఆమె అభిప్రాయపడ్డారు.

## నేటి నుండి వేరుశనగ విత్తన కాయలు కోసం రిజిస్ట్రేషన్ ప్రారంభం



**వేముల మేజర్‌న్యూస్ :** వేముల మండలంలోనీ రైతులకు సబ్సిడీ వేరుశనగ విత్తన కాయల పంపిణీ కోసం రిజిస్ట్రేషన్ ప్రక్రియ నేటి నుండి అనగా మంగళవారం నుంచి ప్రారంభించినట్లు మండల వ్యవసాయ అధికారి జి.పి ఓబులేసు సోమవారం ఉదయం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. అందులో భాగంగా ఆయన మాట్లాడుతూ..ఈరోజు ఉదయం 10 గంటలకు రికార్డింగ్ కేంద్రాల్లో రిజిస్ట్రేషన్ ప్రారంభం అవుతుందని తెలిపారు.వేముల మండలానికి మొత్తం 150 క్వింటాళ్ల వేరుశనగ కాయలు మంజూరు చేయబడ్డాయని,వాటిలో 40 శాతం సబ్సిడీతో రైతులకు అందజేయనున్నారు. పంట సాగు చేసే రైతులు తమ ఆధార్ కార్డు,పట్టాదారు పాస్ బుక్ మరియు ఫోన్ నంబర్ తో సంబంధిత ఆర్.ఎస్.కె (రైతు సేవా కేంద్రం) లో రిజిస్టర్ చేసుకుని అందుకు సంబంధిత రుసుమును చెల్లించాలన్నారు.నమోదు ప్రక్రియ పూర్తయ్యిన వెంటనే పంపిణీ ప్రారంభం చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు.

# కమిషనర్ అవగాహన రాహిత్యంతోనే కౌన్సిల్ సక్రమంగా జరగడం లేదు

**రిజిస్టర్ ఆఫీసు కోసం అవసరమైతే రెవిన్యూ స్థలాన్ని కేటాయించాలి**

**మున్సిపల్ వైస్ చైర్మన్ పాతకోట బంగారు మునిరెడ్డి**



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** కమిషనర్ అవగాహన రాహిత్యం తోనే కౌన్సిల్ సక్రమంగా జరగడం లేదని మున్సిపల్ వైస్ చైర్మన్ పాతకోట బంగారు మునిరెడ్డి ఆరోపించారు. సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలోని చైర్మన్ ఛాంబర్ లో వారు విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ కౌన్సిల్ సమావేశంలో కమిషనర్ రవిచంద్రా రెడ్డి ప్రవర్తించిన తీరు సక్రమంగా లేదని, అదేవిధంగా ఆయన అవగాహనా రాహిత్యం కారణంగా కౌన్సిల్ సమావేశం ఇంతవరకు ఏ ఒక్కటీ సక్రమంగా నిర్వహించలేదని తెలిపారు. శనివారం జరిగిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో సిసి ని ఎందుకు మరో సెక్షన్ కు మార్చారని ఛైర్ పర్సన్ భీమునిపల్లె లక్ష్మీదేవి ప్రశ్నిస్తే ఆయన సమాధానం ఇచ్చిన తీరు సక్రమంగా లేదని ఆరోపించారు. అదే సమయంలో అజెండా లో ఆయన సంతకం గతంలో ఎన్నడూ చేయలేదని గుర్తు చేశారు. అసలు అజెండా లో చైర్మన్ సంతకం మినహా, కమిషనర్ సంతకం ఎక్కడా వుండదని గమనించాలన్నారు. ఆ అజెండాలో క్కడా బడ్జెట్ గురించి ప్రస్తావించలేదని కేవలం గత అక్టోబరు నెలలో ఆదాయ, వ్యయాలనే ప్రస్తావించారని స్పష్టం చేశారు. కేవలం ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి కుమారుడు నంద్యాల కొండారెడ్డి ఆ కౌన్సిల్ సమావేశం జరపరాదని కమిషనర్ రవిచంద్రారెడ్డి కి స్పష్టమైన ఆదేశాలు ఇవ్వటంతోనే కమిషనర్ ఆ విధంగా ప్రవర్తించారన్నారు. ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి కూడా కమిషనర్ పిలవగానే సభ నుండి టిడిపి కౌన్సిలర్లతో కలిసి బయటికి వెళ్లడం చూస్తే ఆయన ఆరోగ్య స్థితి సక్రమంగా లేన్నట్లు వుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. కేవలం కొండారెడ్డి ఆదేశాలతో సమావేశం రద్దు చేసే యత్నం కమిషనర్ చేశారని, లేని పక్షంలో కొండారెడ్డి తనకు సంబంధం లేదని ప్రమాణం చేయాలని డిమాండ్ చేశారు. అదే విధంగా పట్టణంలోని కొర్రపాడు రోడ్డు లోని మున్సిపల్ పెట్రోల్ బంక్ ప్రక్కన గతంలో రాజన్న క్యాంటీన్ వున్న స్థలం దాదాపు 40 కోట్ల రూపాయలు విలువ చేస్తుందని, ఈ స్థలాన్ని ఒక్క రూపాయి కూడా తీసుకోకుండా రిజిస్టర్ ఆఫీసుకు ధారాదత్తం చేయాలని ఎమ్మెల్యే చూస్తున్నారని వివరించారు. ఈ అంశం ఇటీవలి కౌన్సిల్ అత్యవసర సమావేశంలో అజెండా లో 3వ అంశం అని తెలిపారు. గతంలో కూడా ఈ స్థలం వెనుక వైపున ప్రస్తుతం ఇస్కాన్ మందిరం వున్న మున్సిపల్ స్థలం దాదాపు 1.15 ఎకరాల విస్తీర్ణంలో వుందని, జూటూరు కళాక్షేత్రం నడిచేదని, ఈ స్థలాన్ని కూడా గతంలో ఇదే వరదరాజుల రెడ్డి ఎమ్మెల్యే గా వుండి తాము నిర్వహించలేమని టిటిడి వారికి అప్పగించారని, ఈ విధంగా ప్రజలకు సంబంధించిన మున్సిపల్ ఆస్తిని ఇతరులకు కేటాయించడం వలన ప్రయోజనం ఏమిటని ప్రశ్నించారు. ప్రస్తుతం కూడా గతంలో రాజన్న క్యాంటీన్ వున్న స్థలంలో రూములు ఏర్పాటు చేసి లీజ్ కు ఇస్తే మున్సిపాలిటీకి ఆదాయం వస్తుందని స్పష్టం చేశారు. రిజిస్టర్ ఆఫీసుకు కావాలంటే రెవిన్యూ స్థలాన్ని కేటాయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మరో మున్సిపల్ వైస్ చైర్మన్ సి.ఎస్. ఖాజామోహిద్దీన్, వైసీపీ యువ నాయకులు మోడెం సందీప్ పాల్గొన్నారు.

# ప్రపంచ ఎయిడ్స్ డే పై విద్యార్థులకు అవగాహన



**పులివెందుల, మేజర్‌న్యూస్:** ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవంను పురస్కరించుకుని, వైయస్సార్ లయోలా డిగ్రీ కళాశాల పులివెందులలో డిగ్రీ విద్యార్థులకు ఎయిడ్స్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు కళాశాల ప్రిన్సిపల్ జోజి రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎఫ్ ఆర్ చవానా, ఆర్ఆర్సి కోఆర్డినేటర్ డాక్టర్ వి. ఉదయ్ కిరణ్, పులివెందుల సిడిఎస్ ప్రతినిధి శ్రీ టోపివల్లి ప్రధాన సభకు హాజరైన విద్యార్థులకు ఎయిడ్స్ నిరోధం, జాగ్రత్తలు, అపోహలు, అవగాహన ముఖ్యాంశాలపై విలువైన సూచనలు అందించారు. కార్యక్రమం అనంతరం పులివెందుల పూలంగళ్ల సర్కిల్ వద్ద అందరూ కలిసి ఎయిడ్స్ గురించి అవగాహన పెంపొందించేందుకు ప్రత్యేకంగా ప్రతిజ్ఞ (ప్రతిజ్ఞ) స్వీకరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, సిబ్బంది, స్థానిక ప్రతినిధులు ఉత్సాహంగా పాల్గొని సమాజంలో ఆరోగ్య సాక్షరత పెంపుకు తమ బాధ్యతను తెలియజేశారు. లయోలా డిగ్రీ కళాశాల, ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా సమాజంలో అవగాహన పెంపొందించడానికి ఇలాంటి కార్యక్రమాలు మరింత విస్తృతంగా ప్రచారం చేశారు.

# ప్రధానమంత్రి పసల్ బీమా యోజన విధివిధానాలు విడుదల



**చాపాడు, మేజర్‌న్యూస్ :** ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పంటల బీమా పథకం రబీ 25-26 సంవత్సరానికి విధి విధానాలు విడుదల చేయడం జరిగిందని మండల వ్యవసాయ అధికారిని దేవి పద్మలత తెలిపారు. పంటల బీమా గురించి మండలంలో రైతులకు సోమవారం చాపాడు రైతు సేవ కేంద్రం నందు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ పథకం కింద వర్తించే పంటలు మరియు రైతు వాటగా 1.5% ప్రకారం చెల్లించవలసిన వాటా నువ్వులు ఎకరానికి 180 రూపాయలు, వేరుశనగ 480, పెసులు 270, జొన్నలు 315, మినుములు 285, వరి 630, ప్రొద్దుతిరుగుడు 300, సెనగలు 480 చెల్లించవలసినది. ప్రీమియం నమోదు చేయడానికి చివరి తేదీ డిసెంబర్ 15 2025 నిర్ణయించారు. కావున రైతు సంబంధిత గ్రామ వ్యవసాయ సహాయకుల వద్దనుండి పంట నమోదు పత్రం తీసుకొని తమ సమీప కామన్ సర్వీస్ సెంటర్లు వెళ్లి ప్రీమియం చెల్లించాలి. రైతులందరూ కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా తెలియజేయడమైనది.

# ప్రతిభ పోటీల్లో మెరిసిన రవితేజ కాన్సెప్ట్ హైస్కూల్ విద్యార్థులు



**పులివెందుల మేజర్‌న్యూస్:** గత నెల 29, 30 తేదీలలో బాల దినోత్సవం 3.0 సందర్భంగా కడపలోని సెయింట్ జోసెఫ్ బాలికల పాఠశాలలో నిర్వహించిన ప్రతిభా పోటీ పరీక్షలలో పులివెందులకు చెందిన రవితేజ కాన్సెప్ట్ హై స్కూల్ విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచారు. ఈ నేపథ్యంలో వేస్ట్ ఫ్రమ్ బెస్ట్ అనే అంశంపై ప్రాజెక్టు తయారీ పోటీల్లో పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న భవ్య శ్రీ రెడ్డి విద్యార్థిని అత్యంత ప్రతిభ చూపి ప్రథమ స్థానంలో నిలిచింది. అలాగే రైమ్స్ అనే అంశంపై ఆంగ్లంలో నిర్వహించిన వక్తృత్వ పోటీల్లో మూడో తరగతి చదువుతున్న హేమ వదన అనే విద్యార్థిని ప్రతిభ చూపి మూడవ స్థానంలో నిలిచింది. తెలుగులో వ్యాసరచన పోటీల్లో 8వ తరగతి చదువుతున్న ముస్కాన్ అనే విద్యార్థి ప్రతిభ చూపి మూడవ స్థానం, తెలుగులో డిక్టేషన్ పోటీ విభాగంలో 9వ తరగతి చదువుతున్న గంగా శ్రీనిధి విద్యార్థి ప్రతిభ చూపి కన్సిలైజ్ కన్సిలేషన్ ప్రైజ్ దక్కించుకుంది. ఈ మేరకు ప్రతిభ చూపిన ఆ విద్యార్థులు ప్రముఖుల చేతుల మీదుగా బహుమతులు అందుకున్నారు. ఇందుకు ఆ పాఠశాల కరస్పాండెంట్ జనార్దన్ రెడ్డి ప్రధానోపాధ్యాయుడు రహమతుల్లా ఆ విద్యార్థులను సోమవారం అభినందించారు.

# ఎయిడ్స్ పట్ల అప్రమత్తత అవసరం

## ఇంతియాజ్ అహ్మద్ సూచన




వై.వి.యు, పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్: ఎయిడ్స్ వ్యాధి పట్ల ప్రతి ఒక్కరూ అవగాహనతో సమాజాన్ని చైతన్యవంతం చేయాలని నేషనల్ ఎయిడ్స్ కంట్రోల్ ఆర్గనైజేషన్ కన్సల్టెంట్ ఎస్ ఇంతియాజ్ అహ్మద్ అన్నారు. తెలుగు వేమన విశ్వవిద్యాలయంలోని జాతీయ సేవా పథకం యూనిట్ -4 ఆధ్వర్యంలో ఎయిడ్స్ దినం సందర్భంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సందర్భంగా ఇంతియాజ్ అహ్మద్ మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి వ్యాప్తి, పర్యవసానాల గురించి అవగాహన కల్పించారు. యువత విలువలతో జీవిస్తూ ప్రజలను కూడా మంచి మార్గంలో తీసుకెళ్లే ప్రయత్నం చేయాలన్నారు. వ్యాధుల పట్ల అవగాహన కలిగి ఉండాలని అప్పుడే మనం జాగ్రత్తగా ఉంటామన్నారు. ఎయిడ్స్ అంటువ్యాధి కాదని, వ్యాధిగ్రస్తుల పట్ల ద్వేష భావాలు ఉండ కూడదన్నారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సునీత మాట్లాడుతూ,, విద్యార్థులకు చక్కటి అవగాహన కల్పించిన ఇంతియాజ్ అహ్మద్ ను అభినందించారు. పబ్లిక్ రిలేషన్షిప్ డైరెక్టర్ డాక్టర్ పి సరిత , సైకాలజీ శాఖ సహా ఆచార్యులు డాక్టర్ వి లాజర్ మాట్లాడుతూ వ్యాధుల పట్ల అవగాహనతో వాలంటీర్లు సమాజం లోకి వెళ్లినప్పుడు ప్రజలకు వివరించాలని సూచించారు. అనంతరం ఇంతియాజ్ అహ్మద్‌ను సత్కరించారు. కార్యక్రమంలో విద్యార్థులు వాలంటీర్లు పాల్గొన్నారు.

**వై.వి.యూ....లో ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన పోస్టర్ ఆవిష్కరణ**

యోగివేమన విశ్వవిద్యాలయంలోని ఆర్ట్స్ బ్లాక్ లో జాతీయ సేవా పథకం యూనిట్ -9 ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ కే శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శివాజి నగర్ లో ఎయిడ్స్ అవగాహన పోస్టర్లను ప్రదర్శించారు. వాలంటీర్లు, కంప్యూటర్ సైన్స్ విద్యార్థులు పోస్టర్లతో గ్రామీణులకు అవగాహన కల్పించారు. గోడలకు పోస్టర్లు అంటించారు. ఎయిడ్స్ వ్యాధి పట్ల ప్రతి ఒక్కరు పూర్తి అవగాహనతో ఉండాలని వాలంటీర్లు వివరించారు

# చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండండి

**కడప తాలూకా ఎస్.ఐ తులసి నాగప్రసాద్**



**కడప క్రైమ్, మేజర్‌న్యూస్:** నేరనియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా కడప తాలూకా పోలీసు స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్లకు, నేర చరిత్ర ఉన్నవారికి కడప తాలూకా ఎస్.ఐ తులసి నాగప్రసాద్ సోమ వారం కౌన్సిలింగ్ నిర్వహించారు. సత్ప్రవర్తనతో జీవించాలని, నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని ఈ సందర్భంగా ఆయన వారిని హెచ్చరించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే తప్పనిసరిగా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని వారికి తెలిపారు.

# అవోపా ఆధ్వర్యంలో భగవద్గీత వితరణ

**వేంపల్లె మేజర్‌న్యూస్:** స్థానిక అవోపా ఆధ్వర్యంలో భగవద్గీతను ఆర్యవైశ్య కుటుంబ సభ్యులకు వితరణ చేసినట్లు జిల్లా అధ్యక్షుడు హరికృష్ణ, వేంపల్లె శాఖ అధ్యక్షుడు బైరిశెట్టి సునీల్ లు వెల్లడించారు. సోమవారం గీతా జయంతి వేడుకలను వేంపల్లెలో ఘనంగా నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ గీతా జయంతి హిందూ పవిత్ర గ్రంథమైన భగవద్గీత పుట్టిన రోజు అని, ప్రపంచ వ్యాప్తంగా హిందూ పంచాంగం ప్రకారం మార్గశిర శుద్ధ ఏకాదశి రోజున జరుపుకుంటారన్నారు. సనాతన ధర్మాన్ని ప్రతి ఒక్కరూ పాటించాలని పిలుపునిచ్చారు. అలాగే భగవద్గీత వితరణ దాతలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో అవోపా జిల్లా కోశాధికారి మిట్టా రాజగోపాల్, సభ్యులు, ఆర్యవైశ్య యువజన సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

